




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 160 | ది. 27-8-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 160 | Date : 27-8-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## బ్యాంకులు ప్రజల కోసమా.. మీ కోసమా? : చంద్రబాబు ఆగ్రహం






**అమరావతి,ఆగస్టు 26 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో బ్యాంకులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం బ్యాంకులు ఏర్పాటు చేశారా? లేక.. మీ వ్యక్తిగత లాభాలు పెంచుకునేందుకు ఏర్పాటు చేశారా? అని నిలదీశారు. తాజాగా రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు అనుకూలమైన విధానాలు తీసుకురావాలని తాను గతంలో అనేక సార్లు సూచించానని.. అయినా.. బ్యాంకర్లు నిబంధనల పేరుతో ప్రజలను ఇరకాటంలోకి నెడుతున్నాయని విమర్శించారు. నిబంధనలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలని, కానీ, వారిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదని వ్యాఖ్యానించారు."ప్రపంచం మారుతోంది. ప్రజలు మారుతున్నారు. కానీ, నిబంధనల పేరుతో మీరే(బ్యాంకులు) మారడం లేదు. ఇది సరికాదు. కాలానికి అనుగుణంగా మీరు మారాల్సిన అవసరం ఉంది." అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు కూడా అనుకూలంగా ఉండే విధానాలు అమలు చేస్తేనే బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగంకాలం గడిచిపోయిందన్న సీఎం చంద్రబాబు.. రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఎందుకు ఇవ్వలేకపోయారని బ్యాంకర్లను నిలదీశారు. అంతా అయిపోయిన తర్వాత.. రుణాలు ఇచ్చినా.. రైతులకు ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలన్న స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోందని.. దీనికి బ్యాంకర్ల సహకారం కోరుతున్నామని.. కానీ, ఎవరూ ముందుకు రావడం లేదని అన్నారు. 175 నియోజకవర్గాల్లో చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి నిర్ణయించామని.. దీనికి కూడా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. %-%మీ స్పందన సరిగా లేకపోతే.. ప్రభుత్వం నుంచి కూడా అలానే స్పందన ఉంటుంది.%-% అని చంద్రబాబు తొలిసారి హెచ్చరించారు.

**నియంత్రణ ఎవరికి?** బ్యాంకులు వివిధ రూపాల్లో నియంత్రణ విధిస్తున్నాయని.. చిన్న మొత్తం అప్పునకే ప్రజలను బ్యాంకుల చుట్టూ పత్రాల కోసం తిప్పుతున్నారని అన్నారు. ఇలాంటి నియంత్రణలు ఎందుకని ప్రశ్నించారు. ప్రజలను నియంత్రించడం వల్ల బ్యాంకులు పుంజుకుంటాయా? అని ప్రశ్నించారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాల్సిన బ్యాంకులే ఇంకా నిబంధన చట్రం నుంచి బయటకు రాలేక పోతున్నాయన్నారు. బ్యాంకులు తమ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆగస్టు 31జాతీయ క్రీడా దినోత్సవం..

### సైక్లింగ్ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్



**హైదరాబాద్,ఆగస్టు 26 (వార్తాప్రభ) :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 31వ తేదీ ఆదివారం నిర్వహించబడుతున్న సైక్లింగ్ ర్యాలీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవిలు ఈ రోజు రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానించారు. "ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం భాగంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు వివరించారు. ఆగస్టు 31వ తేదీ ఉదయం 7 గంటలకు గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేట్ వద్ద సైక్లింగ్ ర్యాలీ ప్రారంభం కానుంది. గవర్నర్ ఈ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించి, తప్పకుండా హాజరవుతానని తెలిపారు.

## ఏపీలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరంలో కేంద్రీకృతం
- రానున్న 2 రోజుల్లో మరింత బలపడే అవకాశం
- ఉత్తరాంధ్రలోని నాలుగు జిల్లాలపై తీవ్ర ప్రభావం
- భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే సూచన
- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక



**విజయవాడ,ఆగస్టు 26 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మంగళవారం హెచ్చరించింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయవ్య బంగాళాఖాతంలో, ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడన ప్రభావం కారణంగా ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## గనులే కాదు.. ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి చీరలను కూడా వదలలేదా..? బాంబు పేల్చిన భూమన



**తిరుపతి,ఆగస్టు 26 (వార్తాప్రభ) :** రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఓబులాపురం మైనింగ్ కుంభకోణం ప్రధానంగా వెలుగులోకి వచ్చింది. అప్పట్లో గాలి జనార్దన్ రెడ్డి కోసం విలువైన సున్నపురాయి నిక్షేపాలను.. ఇతర వనరులను అడ్డగోలుగా కట్టబెట్టారని ఆరోపణలు వినిపించాయి. ఈ వ్యవహారంలో అప్పట్లో ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న శ్రీలక్ష్మి కీలకంగా పని చేశారని విమర్శలు వినిపించాయి. ఈ వ్యవహారంలో శ్రీలక్ష్మి పై రకరకాల కథనాలు మీడియాలో వచ్చాయి. ఆమె జైలు శిక్ష కూడా అనుభవించారు. కొంతకాలం వరకు శ్రీలక్ష్మి బయటికి రాలేదు. అనంతరం జగన్ అధికారంలోకి తర్వాత శ్రీలక్ష్మికి కీలక హోదా లభించింది. ఒకరకంగా శ్రీలక్ష్మి మీద వచ్చిన ఆరోపణలకు వైసీపీ నేతలు గట్టి కౌంటర్ ఇచ్చేవారు. వైసిపి మౌత్ పీస్ సాక్షి కూడా శ్రీలక్ష్మిని నిరపరాధిగా పేర్కొంటూ కథనాలను ప్రచురించేది.

**శ్రీ లక్ష్మి విషయంలో స్టాండ్ మారిందాలి..** తెర వెనుక ఏం జరిగిందో తెలియదు గానీ శ్రీ లక్ష్మి విషయంలో వైసిపి స్టాండ్ మారినట్టు కనిపిస్తోంది. ఎందుకంటే తాడేపల్లి నుంచి ఆదేశాలు రాకుండా వైసిపి నేతలు అందులోనూ కీలక స్థానంలో ఉన్న నాయకులు ఒక్క మాట కూడా మాట్లాడరు. అందులోనూ కీలక విషయాల గురించి అసలు మాట్లాడరు.. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నట్టుండి సంచలన ఆరోపణలు చేశారు. అది కూడా ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి మీద.." ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి అవినీతిలో అనకొండ. ఆమె రోజుకు 1.5 లక్షల విలువైన చీర కడతారు. వేల రూపాయలు విలువ చేసే 11 విగ్గులు ఆమె వద్ద ఉన్నాయి" ఇలా సాగిపోయింది కరుణాకర్ రెడ్డి విమర్శలపర్వం. ఉన్నట్టుండి శ్రీలక్ష్మి మీద ఆయన ఆరోపణలు చేయడానికి కారణం ఏంటి.. ఈ స్థాయిలో విరుచుకుపడడానికి తెర వెనుక ఏం జరిగిందనేది అంతుపట్టకుండా ఉంది.

**అదే కారణమా..** రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గాలి జనార్దన్ రెడ్డికి కేటాయించిన విలువైన వనరుల విషయంలో మొదటి నుంచి కూడా తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తూ వస్తోంది. అప్పట్లో ఓబులాపురం ప్రాంతంలో టిడిపి నేతలు పర్యటించారు. అక్కడ కూల్చేసిన గుడి.. ఇతర హద్దులను చూసి అవాక్కయ్యారు. దానిపై కోర్టుకు పలు నివేదికలు కూడా సమర్పించారు. ఇప్పుడు ఈ కేసును మళ్లీ తిరగతోడే ప్రయత్నం మొదలైందని తెలుస్తోంది. ఇదే కేసులో ఇటీవల గాలి జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో అభియోగాలు ఎదుర్కొన్నారు. చివరికి కోర్టు కూడా ఆయనకు శిక్ష విధించింది. తనకున్న పలుకుబడితో ఆయన బెయిల్ సంపాదించుకున్నారు. అయితే ఈ కేసులో జగన్ ను అడ్డంగా ఇరికించాలని.. దానికి తగ్గట్టుగానే ప్రణాళికలు రూపొందించాలని టిడిపి భావించినట్టు తెలుస్తోంది. నాటి ఈ వ్యవహారంలో శ్రీలక్ష్మి కీలకంగా వ్యవహరించిన నేపథ్యంలో.. ఆమె ఇచ్చిన వివరాల ద్వారా ఈ కేసులో మరిన్ని నిజాలు రాబట్టాలని తెలుగుదేశం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. శ్రీలక్ష్మి కూడా దానికి సుముఖంగా ఉన్న నేపథ్యంలోనే.. వైసిపి ఎదురుదాడికి దిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే భూమన కరుణాకర్ రెడ్డి ద్వారా ఆరోపణలు చేయించినట్టు సమాచారం.

## 84 జీవోను సవరించండి

- ప్రాంతీయ పత్రికలను ఆదుకోండి..
- ఎడిటర్లంతా ఐక్యంగా ఉందాం..
- స్టేట్ హెడ్ క్వార్టర్లో అక్రిడిటేషన్ మంజూరు చేయాలి.
- కూటమి ప్రభుత్వం పత్రికల మనుగడకు చేయూతనివ్వాలి.
- పక్కదారి పట్టిస్తున్న నాయకుల మాటలు నమ్మొద్దు..
- వాస్తవాలు వెలుగులోకి తెచ్చేది ప్రాంతీయ పత్రికలే.
- ప్రాధాన్యత కల్పించకుంటే ఉద్యమం తప్పదు.
- ఎంప్యానల్‌మెంట్ సాకుతో చిన్నపత్రికలతో ఆటలాడొద్దు..
- ఏపీఎస్ఎస్ సమావేశంలో పలువురు నేతలు..





**విజయవాడ,ఆగస్టు 26 (వార్తాప్రభ) :** నూతనంగా ప్రభుత్వం తీసుకువచ్చిన (84)జీవోతో ప్రాంతీయ పత్రికల మనుగడకు కష్టతరంగా మారుతుందని స్టేట్ హెడ్ క్వార్టర్లో అక్రిడిటేషన్లు కల్పించకపోవడం చిన్నపత్రికలను చిన్నచూపు చూస్తున్నారంటూ వెంటనే జీవోను సవరించి రెగ్యూలర్‌గా వచ్చే పత్రికలన్నింటికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఎడిటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్మా ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి పత్రికల ఎడిటర్స్ అండ్ పబ్లిషర్స్ ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని , పలువురు ఎడిటర్స్ వారి యొక్క అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ.. పత్రిక ఎడిటర్లందరూ కలిసి ఐకమత్యం కలిగి మన హక్కుల కోసం మనం పోరాడుదామని, ఎంప్యానల్మెంట్ కోసం కూడా ఆలోచించి ప్రతి ఒక్కరు దానికోసం ముందడుగు వేద్దామని, కొంతకాలం పోతే పత్రిక మనుగడ కూడా ఏమీ ఉండదని, ప్రభుత్వం సర్క్యులేషన్ ఎక్కువ చూపించమని అడుగుతుందని.. దీనివల్ల జీఎస్టి ప్రాబ్లం వచ్చి మన ఆస్తులు కూడా అమ్ముకోవాల్సి వస్తుందని ప్రతి ఒక్కరు ఆలోచించి ఎంప్యానల్మేంట్ కోసం పునరాలోచించాలని సూచించారు. మన హక్కు అక్రిడేషన్, ఎడిటర్లు అంతా ఐక్యమత్యం కలిగి ఉండాలని, ఎంప్యానెల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేట్ అక్రిడేషన్స్ హెడ్ క్వార్టర్ లో టూ ప్లస్ టు ఇవ్వాలని, మన యొక్క డిమాండ్లను సబ్ కమిటీకి కూడా సమర్పించి జీవో సవరించే వరకు పోరాడదాం అని దీని కొరకు ప్రతి ఒక్క ఎడిటర్ మద్దతు తెలపాలని కోరారు. ఎంప్యానల్‌మెంట్ నోటిఫికేషన్ ఇచ్చి సుమారు 7 సంవత్సరాలు గడుస్తుందని అక్రిడిటేషన్ జీవో మాదిరిగానే ఎంప్యానల్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో 13 వేల అక్రిడిటేషన్లు రాష్ట్రం మొత్తం మీద ఇచ్చారని ఇప్పుడు అధిక సంఖ్యలో 30 వేల పైచిలుకు వస్తున్నాయని సంతోషించామని కానీ ఇందులో చిన్నపత్రికలను చిదిమివేసేలా జీవో పోందుపరిచారని అన్నారు. ప్రతిసారి చిన్నపత్రికలపైనే దృష్టి సారించడం బాదాకరంగా ఉందని ఏమీ లేని వాటికి వందల్లో అక్రిడిటేషన్లు ఇస్తూ ప్రాంతీయ పత్రికలపైనే ఎందుకు సవితితల్లి ప్రేమ చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. వెంటనే 84 జీవోను సవరించి చిన్నపత్రికలకు న్యాయం చేయాలని కోరారు. తదనంతరం రాష్ట్ర సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జేడీ కిరణ్ కుమార్ ను కలిసి ఎడిటర్ల డిమాండ్లను పరిష్కరించమని వినతి పత్రం ఇవ్వగా .. సానుకూలంగా స్పందించి, కచ్చితంగా మీ సమస్యలను పరిష్కరిస్తామని, అధికారులు దృష్టికి తీసుకె ళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్తాప్రభ ఎడిటర్, రాష్ట్ర నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం అధ్యక్షుడు కోస్తాప్రభ ఎడిటర్ కె. ప్రసాద్ బాబు, సీనియర్ నాయకులు కస్తాల నమ్మయ్య, ఏపీఎస్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రజాభూమి ఎడిటర్ రామ్మోహన్‌రెడ్డి, పులిగడ్డ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నందిగం కోటేశ్వరరావు, ఏపీఎస్ఎస్ కోశాధికారి వల్లూరి రవిశేఖర్, బాబురావు (తెలుగుతేజం), ఎంప్యానల్‌మెంట్ అసోసియేషన్ నాయకులు అంతిమతీర్పు ప్రసాద్, మందపాటి చక్రవర్తి (సౌత్9), శ్యాంబాబు (నవజనత), కృష్ణారావు(రియల్ న్యూస్), నీలకంఠేశ్వరరావు యాదవ్, వీర్ల శ్రీనివాసయాదవ్, మానేపల్లి మల్లిఖార్జునరావు (ఆదిత్యహృదయం), కమ్మిలి ప్రకాష్ (తొలిఉదయం), విశ్వనాదం (దిడస్క్), నాగార్జున (విలేజ్ ఫల్స్), శ్రీనివాస్( పెన్‌కౌంటర్), తదితరులు పాల్గొన్నారు.

## ఓడితే.. రాజ్యసభ..!



**న్యూఢిల్లీ ,ఆగస్టు 26 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి తరఫున అభ్యర్థిగా నిలబడ్డ.. మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ. సుదర్శన్ రెడ్డిని గెలిపించుకునేందుకు కూటమి పార్టీలు శత విధాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తమ కూటమిలోని మిత్రపక్షాలు ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో వారితో పాటు.. ఎన్డీయే కూటమిలోని కొన్నిపార్టీలను కూడా మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వీరితోపాటు.. ఎన్డీయే-ఇండియా కూటముల్లో లేని.. తటస్థ పార్టీలు(వైసీపీ, బీజేడీ(ఒడిశా), అవామీ, తదితర పార్టీలను మచ్చిక చేసుకుని సుదర్శన్ రెడ్డి విజయం దక్కేలా తెరవెనుక చక్రం తిప్పుతున్నారు. అయితే, వైసీపీ ఈ విషయంలో ఇప్పటికే క్లారిటీ ఇచ్చేసింది. తమకు కాంగ్రెస్ పార్టీ బద్ధ శత్రువని, కాబట్టి.. ఆ పార్టీ తరఫున బరిలో ఉన్న సుదర్శన్ రెడ్డికి తామెలా మద్దతిస్తామని.. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అంతేకాదు.. తమ మద్దతు మీకే నంటూ.. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు తాజాగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. ఈ పరిణామాలతో వైసీపీ దాదాపు ఎన్డీయే వైపు మొగ్గు చూపినట్టు అయింది. అయినప్పటికీ.. తమ ప్రయత్నాలను ఇండియా కూటమి ముమ్మరం చేస్తోంది. మరోవైపు, ఒడిశా విపక్షం బిజు జనతాదళ్(బీజేడీ) అధినేత , మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌తో నూ.. ఇండియా కూటమి నాయకులు సంప్రదిస్తున్నారు. తటస్థ వైఖరితో ఉన్న నవీన్ పట్నాయక్ తమకు సహకరించాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించే క్రతువులో పాలు పంచుకోవాలని విన్నవిస్తున్నారు. అయితే.. నవీన్ తటస్థంగా ఉన్నప్పటికీ.. స్థానిక ప్రయోజనాలు, రాష్ట్రంలో తమ పార్టీ నాయకులపై ఉన్న కేసుల నేపథ్యంలో ఆయన అంతర్గతంగా ఎన్డీయేకు మద్దతు ప్రకటిస్తున్నారు. అయితే.. దీనిపై బహిరంగ వ్యాఖ్యలు చేయడం లేదు. ఇక, అవామీ లీగ్ పార్టీ ఇండియా కూటమిలో లేకపోయినా.. దాదాపు మద్దతుగా ఉంది. కానీ, ఈ పార్టీని కూడా బీజేపీ తనవైపు తిప్పుకొనే ప్రయత్నాలు ముమ్మరం కావడంతో కాంగ్రెస్ నేతలు అలెర్టు అయ్యారు. అవామీ లీగ్‌కు ముగ్గురు ఎంపీలు ఉన్నారు. ఇక, హైదరాబాద్ ఎంపీ.. అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీని కూడా తమవైపు తిప్పుకొనేప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి. వాస్తవానికి బీజేపీకి వ్యతిరేకం అయినా.. ఎంఐఎంకు బీజేపీకి -బీ పార్టీ అనే పేరుంది. ఈ నేపథ్యంలో చివరి నిముషంలో ఎంఐఎం అధినేత బీజేపీకి మద్దతు తెలిపే అవకాశం ఉంది. అయినప్పటికీ ఓ రాయి వేస్తే పడి ఉంటుందని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఆ ప్రయత్నాన్ని కూడా ముమ్మరం చేశారు. ఇక, ఇన్ని చేసినా.. చివరి నిముషంలో ఏదైనా తేడా కొట్టి సుదర్శన్ రెడ్డి ఓడిపోతే.. ఆయనను గౌరవించే ఉద్దేశంతో ఆయనను రాజ్యసభకు పంపించాలని ఖర్గే నేతృత్వంలోని బృందం నిర్ణయించింది. దేశంలో ఎక్కడినుంచైనా ఆయనను రాజ్యసభకు పంపాలని నిర్ణయించినట్టు తెలిసింది.




# పేదవాడి ఆరోగ్య భరోసా చంద్రబాబు



**తిరువూరు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** తిరువూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 23 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన 11లక్షల 65 వేల రూపాయల విలువచేసే సి.యం. ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఇప్పటివరకు 13 విడతల్లో 391 మంది లబ్ధిదారులకు 2,47,26,785 రూపాయలు విలువ చేసే సియంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వం ఏర్పడినాటినుండి ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు ప్రజల ఆరోగ్యం కొరకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కొరకు ఖర్చు పెట్టింది తక్కువ సంవత్సరం నర కాలంలో వైద్యం కొరకు ఎక్కువ ఖర్చు పెట్టిన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం తిరువూరు నియోజకవర్గంలో ప్రజలు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చి హాస్పిటల్స్ లో డబ్బులు ఖర్చుపెట్టి వైద్యం చేపించుకొని ఆర్థికంగా చితికిపోయి, ఇబ్బందులు పడుతున్నావారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తిరువూరు నియోజకవర్గ ప్రజలు తరపున పాదాభివందనం చేస్తున్నాం- ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం- ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

# టిడిపి నాయకుని పరామర్శించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**విస్సన్నపేట,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** రెడ్డిగూడెం మండలం టిడిపి నాయకులు పాలంకి మురళీమోహన రెడ్డి కి ప్రమాదంలో చేయి ప్యాక్చర్ కావడంతో విస్సన్నపేట లోని ఆయన స్వగృహంలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పరామర్శించారు. విసన్నపేట మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, యూత్ నాయకులు ముత్తం శెట్టి వంశీ తదితరులు పరామర్శ కార్యక్రమాలు అయిన అనంతరం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ముచ్చినపల్లి సహకార సంఘం అధ్యక్షులు నాదెండ్ల కేశి బాబు, బెల్లంకొండ రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి దేవస్థానం అభివృద్ధికి పనులకు 125000 రూపాయలు విరాళం అందజేసిన పరుచూరి బ్రదర్స్





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావు పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు కీర్తిశేషులు పరుచూరి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు పరుచూరి వెంకట్రావు, పరుచూరి ప్రవీణ్ 125000 రూపాయలు, కంది మళ్ళ అచ్యుతానంద 10116 రూపాయలు, పొట్లూరి సీతా రాం ప్రసాద్ 5116 రూపాయలు, బోప్పన సాంబశివరావు 25000 రూపాయలు, ముళ్ళపూడి సుధీర 10116 రూపాయలు, కోటగిరి జగన్మోహన్ రావు 50000 రూపాయలు విరాళాలు అందజేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి పనులకు ఇప్పటివరకు 1988986 రూపాయలు వచ్చినట్లు తెలియజేశారు. అభివృద్ధి పనులకు ఇప్పటివరకు 90 శాతం పూర్తి అయ్యాయని, సంక్రాంతికి అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని, విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయంలో స్వామివారి నగలు, దేవాలయానికి సంబంధించిన విలువైన పత్రాలు భద్రపరచడానికి దేవాలయంలో లాఖరు, దేవాలయం భద్రత దృష్ట్యా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పరుచూరి సుకన్య తెలియజేశారు.ఆలయ అభివృద్ధి పనులకు నిధుల సేకరణలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న, పొట్లూరి రాము, పరుచూరి ధన కోటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్, పరుచూరి రామకృష్ణ లకు ఆమె అభినందనలు తెలియజేశారు.

# విజయా డైరీ డైరెక్టర్ గా అర్జా వెంకట నగేష్ ఏకగ్రీవం ఎన్నిక

## -అదే బాటలో మరో ఇద్దరు



**పెడన,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** జిల్లాలో పాలరైతులకు విశేష సేవలు అందిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ (విజయా డైరీ )ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో పెడన మండలం పెనుమల్లి గ్రామ పాల సంఘం అధ్యక్షుడు అర్జా వెంకట నగేష్ అరవసారి ఏకగ్రీవంగా ఎన్నికయి రికార్డు సృష్టించారు. సెప్టెంబర్ 2 న ఎన్నిక జరగడానికి ఎన్నికల అధికారి విశ్రాంత అసిస్టెంట్ రేజిస్ట్రార్ అఫ్ కోపరేటివ్ సొసైటీస్ గురునాదం నోటిఫికేషన్ జారీ చేసారు.జిల్లా చైర్మన్ చలసాని ఆంజనేయులు తోపాటు టీడీపీ పెద్దలు నడపిన మంత్రాంగం ఫలించి మూడు పదవులూ ఏకగ్రీవమయ్యాయి. ప్రస్తుతం నగేష్ పెడన జడ్పీటీసీ గా కూడా వ్యవహరిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కుటుంబానికి నగేష్ అత్యంత విధేయునిగా వున్నారు.

# సెప్టెంబర్ 19 నుండి నారెడ్కో అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్



**విజయవాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నారెడ్కో సెంట్రల్ జోన్ 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్‌ను విజయవాడని 'ఏ' కన్వెన్షన్‌లో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు సంస్థ సెంట్రల్ జోన్ చైర్మన్ సందీప్ మండవ తెలిపారు. మంగళ వారం నగరంలోని మాలక్ష్మి ఛాంబర్స్ లో ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీ ఎక్స్‌పో గృహ కొనుగోలుదారులు, స్థిరాస్తి వ్యాపార రంగానికి చెందిన వారికి సంయుక్త వేదికగా నిలవనుందన్నారు. ఈ ఫెస్టివల్‌లో 60కుపైగా ఎగ్జిబిటర్స్ పాల్గొనబోతున్నారని, వీరిలో విశ్వసనీయ రియల్ ఎస్టేట్ డెవలపర్లు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు, ఇంటీరియర్స్, బిల్డింగ్ మెటీరియల్ బ్రాండ్లు, ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్లు, బ్యాంకులు ఇతర అనుబంధ సేవల విభాగాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఎక్స్‌పో ద్వారా విజయవాడ, ప్రజా రాజధాని అమరావతి పరిసర ప్రాంత ప్రజలు తమ బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని రకాల ఆమోదం పొందిన రెసిడెన్షియల్ ప్రాజెక్టులను సరిచూసుకుని ఎంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ భాగస్వాములతో నేరుగా చర్చించి తక్షణ సలహాలు పొందవచ్చని సందీప్ మండవ తెలిపారు. ఇంటీరియర్ సొల్యూషన్స్, హోమ్ ఇంప్రూవ్‌మెంట్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉండనుండగా, నగర వాసులు తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ ద్వారా విజయవాడ-అమరావతి రియల్ ఎస్టేట్ రంగం తదుపరి వృద్ధి దశలోకి అడుగిడుతోందని, ప్రజలు ధైర్యంగా, తగిన సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఇది సరైన సమయమన్నారు. నాలా చట్టం రద్దు, లేఅవుట్ డెవలప్‌మెంట్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నిబంధనల సడలింపు, విభిన్న అనుమతుల పరంగా వేగవంతమైన మంజూరు వంటి నిర్ణయాలు పరిశ్రమకు మేలు చేశాయని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి, టైటిల్ స్పాన్సర్ ఎస్ఎల్‌వి డెవలపర్స్ చైర్మన్ పెన్మత్స శ్రీనివాస రాజు , నారెడ్కో సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరి ప్రసాద్ , నారెడ్కో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమాత మదర్ థెరిస్సా116వ జయంతి వేడుకలు





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దాయి కుంట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు అధ్యక్షతన విశ్వమాత మదర్ తెరిసా 116 వ జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు మాట్లాడుతూ అల్బెనియాదేశంలోని యుగొస్లావయా నందు 1910, ఆగస్టు 26 న జన్మించారు భారతదేశము వచ్చి కలకత్తా నగరంలో స్థిరపడి ఉపాధ్యాయురాలుగా, పేదవారి ఆకలని తెచ్చి అన్నపూర్ణగా, కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం నిర్మల హృదయన స్థాపించి అక్కున చేర్చుకున్న సేవా మూర్తి, వీధుల్లో జీవించే వృద్ధులకు తమ సేవ ద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి తన జీవిత మొత్తాన్ని సేవకే అంకితం చేసి ప్రపంచానికే విశ్వమాత అయిందని, 1979లో ప్రపంచ నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతరత్న అవార్డులు ఆమెను వరించాయి. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదం ఇచ్చి ప్రపంచానికి సేవ ద్వారానే దైవత్వం లభిస్తుందని నమ్మిన మదర్ థెరిసా నేటి తరం విద్యార్థులకు ఆదర్శం అని తెలిపారు. అలాగే వినాయక చవితి పర్వదినం సందర్భంగా విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్ కు తీసుకు వెళ్లారు. ఇందులో భాగంగా వినాయక వ్రతకల్పంలో భాగంగా ఉపయోగించే 21 రకాల పత్రాలలో మన ప్రాంతంలో లభించే 20 రకాల పత్రలను వివిధ ప్రాంతాల నుంచి సేకరించి పాఠశాలలో ప్రదర్శించడమైనది. వాటి ఉపయోగాలు వాటి ప్రాధాన్యతను వివరించడమైనది. ఈ కార్యక్రమంలో ధోని శ్రీహరి రావు, ఉపాధ్యాయులు యు.శివ నాగరాజు, బి జాన్సన్, పాగోలు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగుంట స్ఫూర్తితో ఆశాజ్యోతి కి రెండు లక్షలు విరాళం అందించిన దానశీలురు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నినాదంతో మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండి క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ కి పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ బంధువులు 2 లక్షల రూపాయలు విరాళం పుట్టగుంట చేతుల మీదుగా అందించారు. ఎన్ ఆర్ ఐ లు కాకర్ల శంకరరావు , లక్ష రూపాయలు, నాగళ్ళ కృష్ణ మోహన్ రావు 50,000, ఛాయాదేవి 50,000 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ పుట్టగుంట వంటి సేవా మూర్తులు దశాబ్దాల తరబడి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయం అని అన్నారు. సేవకు మారుపేరుగా నిలిచి పదిమందిని సేవామార్గం వైపు నడిపిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పుట్టగుంట సతీష్ కుమార్ అని అన్నారు. ముందుగా ఆశాజ్యోతి లో ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. దివ్యాంగా చిన్నారులకు కాకర్ల స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు వెంకట స్వామి, మరీదు మాధవీలత,లయన్ నందిగం స్వామి, లయన్ తాడి రంగారావు , డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# యువత నూతన ఆవిష్కరణలు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** యువత నూతన ఆవిష్కరణలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో వివేకానంద డిగ్రీ, విజయ జూనియర్ కళాశాలల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన విజ్ఞాన సర్వస్వాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత అవకాశాలు అందుకోవాలని సూచించారు. జీవితాన్ని మలుపు తిప్పే ఇంటర్మీడియట్ విద్య చదివే విద్యార్థులు మంచి స్నేహాలు చేయాలని సూచించారు. చెడు స్నేహాలు చేస్తే కలిగే దుష్ఫలితాలు వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ విడియాల చక్రవర్తి, విజయా అకాడమీ ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కే ఈశ్వరరావు, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్స్ పెమ్మసాని రమేష్ బాబు, అబ్దుల్ రహీమ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా కొరత పరిష్కరించండి..

## -మండల ప్రజా పరిషత్ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులను కోరిన ఎంపిపి గాంధీ



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 26 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ నందు ఎంపీపీ మార్కపూడి గాంధీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం మంగళవారం నిర్వహించటం జరిగినది.ఈసమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేయాలని కోరడమైనది,ఈ సమీక్షా లో భాగంగా మండలం లో యూరియ కొరత విషయాన్ని వ్యవసాయ శాఖ వారికి తెలియజేయడమైనది . కొల్లికొల్ల హైస్కూల్ విద్యార్థుల కొరకు బడి బస్సు అడిగి ఉన్నారు. వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి శ్రీనివాసరావు (వాసు) మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు ప్రోటోకాల్ పాటించటం లేదు అని,ప్రోటోకాల్ పాటించేటట్లు గా చర్యలు తీసుకోవాలని కోరియున్నారు,అన్ని శాఖల అధికారులతో శాఖపరమైన విషయాలపై సమీక్ష చేయడమైనది .ఈ సమావేశం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. శ్రీను.(ఫే ఎ సి) కె.సిద్దారెడ్డి , మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి శ్రీనివాసరావు,( వాసు) జడ్పీటీసీ వూట్లనాగమణి మరియు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, వారి యొక్క శాఖ పరమైన విషయాలను సమావేశంలో తెలియజేయటమైనది. వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు మరియు పంచాయతి కార్యదర్శులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా 115వ జయంతి



**పోదూరు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** మదర్ థెరీసా సేవలు స్ఫూర్తిదాయకమని హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోదూరు మండలం చింతలగరువు స్కూల్ లో మంగళవారం మదర్ థెరీసా 115వ జయంతిని నిర్వహించారు. థెరిసా చిత్రపటానికి సూర్య కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. థెరిసా పాశ్చాత్యురాలైనా భారత దేశంలోని పేదలకు నిర్భాగ్యులకు చేసిన సేవలు అమోఘమని సూర్య కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు, విద్యార్థులు పాల్గొని మదర్ థెరిసాకి నివాళులర్పించారు.

# ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణి





**విజయవాడ (జి.కొండూరు),ఆగష్టు 26 (వార్తాప్రభ) :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని విజయవాడ బందర్ రోడ్డులో ని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ నందు వినియోగదారులకు మంగళవారం ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశామని బంక్ మేనేజర్ కె.వెంకటప్పయ్య తెలిపారు. పర్యావరణ పరిరక్షనలో భాగంగా ప్రతి సంవత్సరం పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ తరుపున వినాయక చవితి పండుగకు ఉచితముగా మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది కూడా మొత్తం 500 మట్టి గణనాథుని విగ్రహాలు వినియోగదారులకు అందజేయడం జరిగిందని వెల్లడించారు. పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ వచ్చి వినియోగ దారులు ఎంతో సంతోషంగా మట్టి గణపతి ప్రతిమలను (విగ్రహాలను) తీసుకు వెళ్లారని తెలియజేశారు.గత 20 సంవత్సరాలు గా పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా వినియోగదారులకు పంపిణీ చేస్తున్నట్లు బంక్ యజమాని యం.వి.వి. సత్యనారాయణ మరియు నందకిషోర్ తెలియ జేశారు.ఈ అవకాశాన్ని వినియోగదారు లందరూ వినియోగించుకున్నందుకు ఎంతో ఆనందంగా నూ, అలాగే ప్రతి వినియోగదారుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అయినందుకు ఆనందంగా ఉన్నదని ఐ.ఓ.సి.యల్. ఎన్టీఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ దేవరపల్లి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని పైలెట్ పెట్రోల్ బంక్ మేనేజర్ కె.వెంకటప్పయ్య పర్యవేక్షించారు.

# కోడూరులో ఘనంగా మధర్ తెరిసా జయంతి



**కోడూరు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** నోబుల్ బహుమతి గ్రహీత, భారతరత్న మదర్ తెరిసా జయంతిని టి ఎస్ ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కోడూరు శివారు స్వతంత్రపురం ప్రభుత్వ వైద్యశాల వద్ద మదర్ తెరిసా చిత్రపటానికి టిఎస్ఆర్ గ్రూపు సభ్యులు, వైద్య సిబ్బంది పూల మాలలు వేసి పుష్పాలు జల్లి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని రాణి సంయుక్త, స్టాఫ్ నర్స్ ను టి ఎస్ఆర్ గ్రూపు సభ్యులు శాలువాకప్పి పూల మొక్కలను అందజేశారు. 1950లో మిషనరీస్ ఆఫ్ చారిటీ అనే సంస్థను మదర్ తెరిసా కలకత్తాలో స్థాపించారని అని, పేదలు అనాధలు అనారోగ్యంతో బాధపడే వారికి సేవలు చేస్తూ మదర్ తెరిసా తమ యొక్క జీవితాన్ని అంకితం చేశారని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్ గ్రూపు సభ్యులు వేముల వేలాద్రి, కొండవీటి సురేష్, బత్తుల శ్రీహరి, కాగితాల సుదర్శన్, బండారు రవీంద్రబాబు,తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి



**తిరువూరు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** తిరువూరు వినాయక చవితి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వినాయక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఇతర మతాల వారిని కవ్వించేలాగా ఉండకూడదు నీ గొప్పతనం చూపించుకునే విధంగా ఉండకూడదు మా పండుగ జరుపుకుంటుంటే వీళ్ళ పర్మిషన్ ఏంటి మీరు అనుకోవచ్చు గతంలో కొన్ని దురదృష్టమైన సంఘటన జరికాయి వినాయక చవితి సందర్భంగా పందిరి వేసేటప్పుడు రోడ్డుమీద గోతులు తీస్తూ ఉంటే భూమి లోపల ఉన్న కరెంటు ఎర్త్ వైరు ఆ వ్యక్తి చనిపోయాడు కమిటీ వారు పర్మిషన్ తీసుకోపోవడంతో ఇన్సూరెన్స్ లేకపోవడంతో కోర్టు ఆ కేసు కొట్టి వేసింది అలాంటి సంఘటన జరక్కుండా ముందుగా జాగ్రత్త చర్యలో భాగంగా తప్పనిసరిగా ప్రభుత్వం వారు ఇచ్చిన జీవ ప్రకారం నిబంధన పాటించాలి కరెంటు డిపార్ట్మెంట్ ae చెప్పినట్లుగా మండపం వద్ద లైటింగ్ వెలిగించేటప్పుడు తడిసిన వైర్లు టేపు వేసిన ముట్టుకోవద్దు ఫైర్ సంబంధించిన జాగ్రత్త తీసుకోవాలి ఊరేగింపులకు డీజే పర్మిషన్ లేదు ఊరేగింపులో భక్తి పాటలు పెట్టాలి అశ్లీల డాన్సులు పెట్టరాదు అలా పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు కమిటీ సభ్యులను హెచ్చరించారు

# పర్యావరణ హితంగా పండుగ చేసుకోవాలి







**గుంటూరు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు ఉచితంగా ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం మాట్లాడుతూ గణాలకు అధిపతి వినాయకుని పండుగ అంటే అందరికీ సంతోషకరమైన పండుగ, ప్రకృతి పండుగ అని, ఐతే మానవ సమాజం సంతోషకరంగా, ఆరోగ్యకరంగా ఉండే విదంగా, ప్రకృతిని సంరక్షణ చేసే విదంగా మనం పండుగ నిర్వహించుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, వివిధ రంగుల రసాయనాలు కలిగిన ప్రతిమలు వాడితే ప్రకృతికి హానికులుగుతుందని, అలా జరగకుండా ఉండాలి అంతే ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ ఏ భానుమురళి, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ మరియు యన్ యస్ యస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# "పద్యమంజరి" పోటీలో కాకతీయ అపోలో విద్యార్థుల ప్రతిభ



**నందిగామ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** "చైతన్య దీపిక సంస్థ" వారు "తెలుగు భాషా దినోత్సవం "సందర్భంగా పట్టణ స్థాయిలో నిర్వహించిన, వివిధ పోటీల్లో, 14 పాఠశాలల నుండి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.దీనిలో భాగంగా స్థానిక కాకతీయ అపోలో విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు"పద్య మంజరి"లో 8వ తరగతికి చెందిన, బండి జాహ్నవి ద్వితీయ స్థానం,జూనియర్ వ్యాసరచన విభాగంలో ఏడవ తరగతికి చెందిన నలజాల లాస్య శ్రీ తృతీయ స్థానం, వక్తృత్వం విభాగంలో ఏడవ తరగతికి చెందిన హేమచరణ్, తృతీయ స్థానం సాధించినారు. పోటీల్లో విజేతలైన వారిని పాఠశాల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ కాపాభారతి, ప్రధానోపాధ్యాయులు పి.వి.రాఘవులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందించారు.

# నిమజ్జన ఏర్పాట్లు చేయండి

**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి**




**శేరిలింగంపల్లి,ఆగష్టు 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ని కలిసి ఖాజాగూడలో పెద్ద చెరువు వద్ద సుందరి కరుణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఒక కోనేరు నిర్మించి గణేష్ మరియు బతుకమ్మ వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కైతాపురం జితేందర్, నక్క శివ కుమార్,కైలా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులను ఏడిపిస్తున్న కేంద్ర, రాష్ట్ర సర్కార్లు!!

- యూరియా కొరతతో పంటలను ఎండబెతున్న వైనం
- అధినేతల ప్రసన్నం కోసం పత్రికా ప్రకటనలు
- డ్రామాలు ఆపి రైతుల సమస్యలు పరిష్కరించండి
- కసిఆర్ పాలనలోనే సస్యశ్యామలంగా వ్యవసాయ రంగం
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగష్టు 26 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతులను ఏడిపిస్తున్న కేంద్ర, రాష్ట్ర సర్కార్లు ఇంకా రైతులకు ఏదో చేస్తున్నామని డ్రామాలాడడం సిగ్గుచేటని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ మేరకు మంగళవారం యూరియా కొరతపై తీవ్ర స్థాయిలో నిరసనను వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు చందర్. అనంతరం చందర్ మీడియాతో సంబంధిత అంశంపై మాట్లాడుతూ...... యూరియా కొరతతో పంటలను ఎండబెతున్న వైనం చూస్తుంటే కడుపు తరుక్కుపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలోనే సస్యశ్యామలంగా వ్యవసాయ రంగం ముందుకు సాగినది ఏమి గత జ్ఞాపకాలను గుర్తు చేశారు. అసత్య ప్రచారాలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు నేడు జరుగుతున్న తతంగం అంతా చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపు ఐలయ్య యాదవ్, ఆముల నారాయణ, శ్రీనివాస్, ప్రవీణ్, సతీష్, నారాయణ, మారుతి దాసు, రాజు, కోడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రోడ్డు పై ఏర్పడిన గుంతల మరమ్మత్తులు



**జవహర్ నగర్, ఆగష్టు 26 : (వార్తా ప్రభ)**జవహర్ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారుల సహాయంతో పలు రోడ్లపై ఏర్పడిన గుంతలను జెసిబి తో పూడ్చి మట్టి కట్టలను లెవెల్ చేసి, రాబోవు గణపతి నవరాత్రులకు వాహనాలకు ఇబ్బంది లేకుండా అలాగే నిమజ్జనం సమయంలో విగ్రహం తీసుకెళ్ళే వాహనాలకు ప్రమాదం లేకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు ఉత్సవ సమితి నాయకులు. ఇంకా ఎక్కడైనా రోడ్డు ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అధికారుల సహాయంతో దగ్గరుండి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని మీడియాకు తెలియజేశారు.. ఉత్సవ సమితి నాయకులు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పశ్చిమ కన్వీనర్ రాంబాబు దొంతమల్ల, నియోజకవర్గ కో కన్వీనర్లు ఉడుత రజినీకాంత్, కుర్ర పుణ్యరాజు, ఉడుత సంతోష్ లు మరియు స్తానిక కో కన్వీనర్ నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం: ఏక్ నాథ్ దున్గే.

**కూకట్ పల్లి,ఆగస్టు26(వార్తాప్రభ):**మట్టి విగ్రహాలను ప్రతిష్టించి



పర్యావరణం కాపాడుతూ పండుగని ఘనంగా జరుపుకోవాలని శేరిలింగంపల్లి సీనియ ర్ కాంగ్రెస్ నాయకులు ఏక్ నాథ్ దున్గే సూచించారు. ఈ సందర్భం గా ఏక్నాథ్ దున్గే మంగళవారం వారి కార్యాలయంలో మాట్లాడు తూ గణేష్ నవరాత్రిలను పురస్కరించుకొని 11 రోజులు అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగను భక్తిశ్రద్ధలతో పూజించి పర్యావరణా కాపాడుతూ మట్టి విగ్రహాలను పూజించి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగని జరుపుకోవాలని అన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలు నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్మాణాలు చేయండి.

**అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 26 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని,ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని,వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. త్వరలో నే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని,పిఏసీ చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని,చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు,వాహనదారులకు సాంత్వన చేకూరునని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజలకు అన్ని రకాల మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని,మౌలికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శరత్ రెడ్డి మేనేజర్ సునీత,ఇంజనీరింగ్ విభాగము అధికారులు ఏఈ సంతోష్,వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్,ఎలక్ట్రికల్ ఏఈ రవిచంద్ర మరియు నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరానికి మేలు.

**బిజెపి సీనియర్ నేత గుండె గణేష్ ముదిరాజ్**

**శేరిలింగంపల్లి,ఆగష్టు 26 (వార్తాప్రభ):**వినాయక చవితి పర్వదినాన్నీ పురస్కరించుకుని బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేయడం ప్రశంసనీయమని మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ అపార్ట్ మెంట్ లలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వాళ్ళమవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని పేర్కొన్నారు. పిఓపి వినాయక విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా వ్యాప్తి చెందుతుందని మట్టి విగ్రహాలని అందరూ పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారా శ్రీను,రాము,కొంచ శివరాజ్ ముదిరాజ్,నరేష్ చారి,వివేక్, నిష్కల్ తదితరులు పాల్గొన్నారు.




# విశిష్ట సేవలందించిన ఐదుగురు సేవామూర్తులకు సత్కారం

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్ తెరిసా జయంతోత్సవాలు.**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలో గల స్వాతి హైస్కూల్ లో కన్వీనర్ తాడిబోయిన యాదవ్ అధ్యక్షతన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి,క్రొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాలలో విశేషమైన సేవలందించిన అయిదుగురు సేవా మూర్తులకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, అతిథిగా హాజరైన రాగం మల్లికార్జున యాదవులు సేవారత్న అవార్డులను (దుశ్శాలువ, జ్ఞాపిక,పగిడి, తాంబూలం) ప్రదానం చేశారు. ఎన్.సుజాత,ఎన్. శ్రీకాంత్,రాంమోహన్ (సత్యసాయి సేవా దళ్ సభ్యులు),డాక్టర్ రఘు అరికపూడి (సామాజికవేత్త) పాటూరి వెంకటేశ్వర్లు (వ్యక్తిత్వ వికాస నిపుణులు, సామాజిక వేత్త) ఈ పురస్కారాల్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుండీ చేస్తున్న అనేక సేవాకార్యక్రమాల్ని చేస్తుంది. దీనిలో భాగంగా వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారిని గుర్తించా,నుకోవడం మంచి నిర్ణయం. ఇటువంటి పురస్కారాల వల్ల నిజంగా పని చేసేవారికి ఎంతో ఆత్మతృప్తి లభిస్తుంద'ని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రశంసించారు. పేదల్లో మళ్ళీ అత్యంత పేదవాళ్ళకు,కుష్టు రోగులకు,ఎయిడ్స్ బాధితులకు వ్యాధిగ్రస్తులకు ప్రేమతో సేవ చేశారు మ.సుమారు 45 సంవత్సరాలు పాటు భారతదేశంతో సహా ప్రపంచంలో అనేక దేశాలలో ఉన్న వేలాదిమంది పేదవాళ్లకు,వయోవృద్ధులకు మదర్ థెరీసా తన సేవలను విస్తరించారు. ఆమె అల్బేనియాలో పుట్టి,అనేక దేశాలలో జీవించినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆమెకు గౌరవనీయమైన పౌరసత్వాన్ని ప్రకటించాయి. అంత గొప్ప సేవకురాలు పేరుతో ఈ పురస్కారాలు ఇవ్వడంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి ఉన్న గొప్ప ఆశయం తెలుస్తుంది అని ఆయన అన్నారు. తమకు తగిన గుర్తింపు లభించడం పట్ల పురస్కార గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేసి,ఈ ప్రోత్సాహంతో మరింత మందికి స్ఫూర్తినిచ్చేలా పనిచేస్తామని,తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్,స్వాతి హైస్కూల్ కరస్పాండెంట్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఫణి కుమార్ ఎం.బసవ లింగం,సత్యసాయి సేవాసమితి,సభ్యులు డా.రామన్న,బి.వి.కే.రావు, సుబ్బారావు, మూర్తిగారు, జి.వి.రావు,విష్ణు ప్రసాద్,శివరాం కృష్ణ,పాలం శీను,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం!!

- పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత
- సామాజిక స్పృహతో భక్తి పెంపొందించుకోవాలి
- మట్టి గణపతి నుంచి పాజిటివ్ ఎనర్జీ లభిస్తుంది
- లయన్స్ క్లబ్ మగువ శ్రీకరం అధ్యక్షులు పి.వకుళ




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగష్టు 26 (వార్తాప్రభ ప్రతినిధి)** మట్టి గణపతులను పూజిద్దాం అని రామగుండం లయన్స్ క్లబ్ మగువ శ్రీకరం అధ్యక్షులు పి.వకుళ అన్నారు. ఈ మేరకు మంగళవారం క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పర్యావరణ పరిరక్షణ భాగంగా మట్టి వినాయకుని పూజించడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మట్టి వినాయకుని, పూజించిన తర్వాత నీటిలో కలపడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మట్టి వినాయకుని పూజించడం మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక స్పృహతో భక్తి పెంపొందించుకోవాలి అని తెలిపారు. మట్టి గణపతి నుంచి పాజిటివ్ ఎనర్జీ లభిస్తుంది అని తెలిపారు. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనేది పంచభూతాలు అని భూమి అని పంచ భూతం ద్వారా నిర్మితం చేయబడిన గణపతులను పూజించడం హిందూ ధర్మం అని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సునీత, ఉషశ్రీ, మంజుల, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగండ్ల జమున, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన బీసీ నేత "భేరి"



**హైదరాబాద్, ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన జిహెచ్ఎంసి వారి సహకారంతో నేతాజీ నగర్ కాలనీలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్ భరత్ రెడ్డి, సూపర్వైజర్ రాందాస్ మరియు సిబ్బంది మరియు నేతాజీ నగర్ అసోసియేషన్ సభ్యులు శంకర్ మార్వాడి, మణికంఠ, మురుగన్ వేలు, సాయిచంద్ పైల్వాన్, అశోక్, రాజు, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొని మట్టి వినాయకుడిని పంపిణీ చేశారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## త్రివేణిలో గణనాధుడి ముందస్తుగా కొలువుదీరెను



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లక్ష్మీదేవిపల్లి : స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో గణనాధుడిముందస్తుగా కొలువుదీరెను జ్ఞానానికి ప్రతీక విఘ్నహర్త అయినటువంటి గణనాధుడి పూజలో భాగంగా గ్రీన్ గణేశా నినాదంతో ప్రకృతి పరిరక్షణే పరమార్ధంగా విద్యార్థులు రూపొందించిన గణనాధుడి రూపాలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ డాఎం గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పర్యావరణ ఎ అనుకూలమైన గణనాథుడు విగ్రహాలు మట్టి, ఆవుపేడ, పచ్చికొబ్బరి చిప్పలు, కాగితము గుజ్జు వంటి సహజసిద్ధమైన, సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారుచేయబడతాయి అని తెలియజేశారు. మధర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి దయామయి స్మృతికి ఘన నివాళులు అర్పించారు. .ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి జగదీశ్ మరియు సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య మరియు ఫాతిమా పాల్గొన్నారు.

## కష్టాలు తొలగి ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలు విరాజిల్లాలి.

**వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నేత రవీందర్ యాదవ్.**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 26: (వార్తాప్రభ):**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని గణనాథున్ని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు. భక్తి శ్రద్దలతో ప్రతి ఒక్కరు వినాయకుడిని పూజిస్తారని అన్నారు. వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేయకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలతో వేడుకలను నిర్వహించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించండి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి,ఆగష్టు 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకూడదని మట్టితో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతిఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని అన్నారు. గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవించాలి అని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం,డివిజన్ వాసులందరికి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ శ్రీకళ,బస్వయ్య, సుజాత,చంద్రకళ,రోజా, కళ్యాణి,కుమారి,లక్ష్మి,గౌసియా, కుటుంబరావు,మోహన్ రావు,కుమార్,హనుమంత్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీ చాన్స్ ఇస్తున్నా కాంగ్రెస్ తీసుకోవడం లేదా ?

రాజకీయాలలో చాన్సు అన్నది సాధారణంగా ఎవరూ ఇవ్వరు. పట్టుదలగా శ్రమించి తీసుకోవాలి. కొన్ని సార్లు అవతల వారు చేసే చర్యల మూలంగా చాన్సులు అలా వస్తూ ఉంటాయి. వాటిని తీసుకునే దానిని బట్టే ఇవతల పక్షం రాజకీయంగా ఎదగడం అన్నది ఉంటుంది. ఏపీలో చూస్తే కాంగ్రెస్ ని దెబ్బ కొట్టి వైసీపీ ఆవిర్భవించింది. వైసీపీ ప్రధాన ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ నుంచి వచ్చినదే. అలా వైసీపీ ఏపీలో ఒక బలమైన ప్రాంతీయ పార్టీగా స్థిరపడింది అయితే వైసీపీ అధినాయకత్వం వరుసగా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల మూలంగా వైసీపీ ఇబ్బంది పడుతోంది.వైసీపీకి ఉన్న ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ నుంచి వచ్చిన ట్రెడిషనల్ ఓటు బ్యాంక్. ఈ ఓటు బ్యాంక్ బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా ఉంటుంది. అయితే వైసీపీ మాత్రం రైట్ వింగ్ విధానాలకే మద్దతుగా నిలుస్తోంది. అంటే కుడి భావజాలం కలిగిన బీజేపీకి అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. దానికి వైసీపీ చెబుతున్న లాజిక్ అయితే ఎక్కడా సరిపోవడం లేదు అని అంటున్నారు. కాంగ్రెస్ తో తమకు జాతి వైరం కాబట్టి బీజేపీకి మద్దతు అన్నది కూడా అంతగా అతికినట్లుగా లేదని అంటున్నారు. కాంగ్రెస్ వద్దు అనుకుంటే బీజేపీ మాత్రం ఎందుకు ముద్దు అన్న ప్రశ్నలు వస్తున్నాయి.ఇక చూస్తే కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన వైఎస్ జగన్ వెంట కాంగ్రెస్ వరాలు అనుసరించాయి. అలా హార్డ్ కోర్ ఓటు బ్యాంక్ కూడా వైసీపీకి పెట్టని కోటగా మారింది. ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు ఒకనాడు కాంగ్రెస్ కి బలమైన ఓటర్లుగా ఉన్నారు. కానీ కాలం కలసిరాక ఏపీలో కాంగ్రెస్ ప్రభావం కోల్పోయింది. పదేళ్ళ తరువాత తెలంగాణాలో ఏదో విధంగా అధికారం సంపాదించుకున్న కాంగ్రెస్ కి ఏపీలో మాత్రం పట్టు చిక్కడం లేదు. మూడు వరస ఎన్నికల్లో పార్టీ దారుణంగా దెబ్బ తినిపోయింది.వైసీపీలో ఉన్న కీలక వర్గాలకు బీజేపీతో అసలు పడదని అంటారు. కానీ వైసీపీ అధినాయకత్వం మాత్రం ప్రతీ విషయంలో మద్దతుగా ఉండడం పట్ల వారంతా గుర్రుగా ఉన్నారని అంటున్నారు. అయితే వారికి వేరే ఆల్టర్నేషన్ లేకపోవడం ఉందని చెబుతున్నారు ఈ వర్గాలు తెలుగుదేశం వ్యతిరేక రాజకీయ పంథాని ఎంచుకున్నాయి. అందుకే ఇపుడు కాంగ్రెస్ గట్టిగా నిలబడితే మాత్రం ఈ వర్గాలు తిరిగి తమ మాతృ సంస్థ వైపు చూసే అవకాశం ఉంది అని అంటున్నారు. అయితే ఏపీలో కాంగ్రెస్ ని రేసులో నిలిపే ధీటైన నాయకత్వమే ఇపుడు కావాల్సి ఉందని అంటున్నారు. అది జరిగిన నాడు వైసీపీకి ఇబ్బంది తప్పదని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంత బద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని నేల విడిచి సాము చేస్తే జాతీయ పార్టీలు అయినా ప్రాంతీయ పార్టీలు అయినా ఇబ్బందులు పడతాయని చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని అంటున్నారు.

## జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్ పదవి పై స్పష్టత ఇవ్వాలి

**స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మౌనం వీడాలి**

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట ఆగష్టు 27 (వార్తప్రభ) ఏఎంసీ పదవి విషయంలో తాంబూలం చేతికి ఇచ్చి కొట్టు కోండి అన్నట్లుగా కూటమి నాయకుల పనితీరు ఉందని వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం నేతలు ఆరోపించారు. ఎస్సీ మహిళకు కేటాయించిన మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని అగ్రవర్గానికి కట్టబెట్టాలని కూటమి నాయకులు ప్రయత్నాలు చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా కూటమి నాయకుల తీరుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) నేతృత్వం లో రైతుబజారు సెంటర్ లోని అంబేత్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్సీలకే కేటాయించాలని, ఎస్సీలు అంటే మీకు అంత చులకనా, యార్డు చైర్మన్ విషయంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ఎందుకు నోరు మెదపటంలేదు అంటూ నినాదాలు చేశారు. ఇప్పటికైనా నాయకులు పునరాలోచన చేయాలని కోరారు.లేనిపక్షంలో దళిత సోదరులు అందరూ కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత సోదరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## అమ్మ ప్రబోధ గీతిక



పెట్టుకోకు తగవులు
పెంచుకోకు వైరులు
ఉండాలి చెలిమితో
మితిలేని కరుణతో
మనసులోని కక్షలు
రేపునోయి కలతలు
బంధాలు పోగొట్టు
బ్రతుకులు తగలబెట్టు
ఏలనోయ్! వాదాలు

ప్రగతికి అడ్డంకులు
మనశ్శాంతి హరించు
తక్షణమే త్యజించు
జీవితాన మిత్రులు
అభివృద్ధికి త్రోవలు
కోల్పోతే మాత్రము
పోవునోయి సకలము

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

# వినాయక చవితి వేడుకలు అనంతరం 11 రోజులు లోపే నిమజ్జనం చెయ్యాలి

● వూరేగింపు రాత్రి 10 గంటల లోపే జరగాలి తెల్లవార్లు ఉండరాదు ● వినాయక చవితి పండగ కోసం పది సూత్రాలు...... మన భక్తి ఆనందం...మన భద్రత మన బాధ్యత ● వినాయక చవితి పందిళ్లు నిర్వాహకులకు వెస్ట్ డివిజన్ ఏ సి పీ దుర్గారావు హెచ్చరికలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినాయక చవితి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరువుకోవాలని 11 రోజుల్లోపు విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని వెస్ట్ డివిజన్ ఏ సీ పీ దుర్గారావు చవితి పందిళ్ల నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం చిట్టినగర్ నగరాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ని కళ్యాణ మండపంలో జరిగిన వినాయక చవితి పందిళ్ల నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా పండుగ కార్యక్రమాలు సాఫీగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దానికి సంబంధించిన పలు మార్గదర్శకాలు ,సలహాలు సూచనలు చేశారు. ముక్యంగా రాజకీయ పార్టీల పాటలు, ద్వందార్థాల పాటలు పందిళ్లు వద్ద డి జే ల్లో రీ సౌండ్ వచ్చేలా పెట్టొద్దని ఏ సి పీ దుర్గారావు హెచ్చరించారు.పందిళ్ళు / మండపాలు ఏర్పాటు విషయంలో – కనీసం ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి. ప్రైవేట్ స్థలం అయితే యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలం అయితే మున్సిపాలిటీ/పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. రాత్రి పగలు 24ఐ7 కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. భద్రతా చర్యలు %-% ఫైర్, మున్సిపల్, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలి. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఇసుక, నీళు ్ళ వంటివి సిద్ధంగా ఉంచాలి. రాత్రి సమయాల్లో పందిళ్ళ వద్ద ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు.విగ్రహ నిమజ్జనం – విగ్రహాల ఎత్తు, బరువు, నిమజ్జనం తేదీ, సమయం, వాహన వివరాలను ముందుగానే పోలీస్ వారికి తెలియజేయాలి. వాహనాలు సరిగా ఉన్నాయా లేదో చూసి లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే నియమించాలి. మద్యం సేవించిన వారు లేదా మైనర్లను వాహనంలో అనుమతించరాదన్నారు. శబ్ద కాలుష్యం – లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాడరాదన్నారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా ముందుగా పోలీస్ వారికి మార్గం తెలియజేయాలి. అవసరమైతే రూట్ ను మార్చుకోవాలి ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు కమిటీ సభ్యులు సహకరించాలి.మండపాల వద్ద మరియు ఊరేగింపు సమయంలో అసభ్య నృత్యాలు, డి జే లు, మత్తు పదార్థాల వాడకం అనుమతించబడదు. మండపాలు వల్ల చుట్టుపక్కల వాళ్ళు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మండపం దగ్గర ఉండే ఇతర మతస్తుల ప్రార్థనా సమయంలో వారికి ఆటంకం కలిగించరాదన్నారు. దేవుడికి విలువైన బంగారు, వెండి వస్తువులు అలంకరించరాదు. ఒకవేళ అలంకరిస్తే పూజ అనంతరం తీసి ఇంట్లో భద్రపరుచుకోవాలి రాత్రిపూట హుండీ,ఇతర ముఖ్య ఆభరణాలు మండపంలో ఉండరాదన్నారు. మండపంలో నిఘా ఉండేట్లు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా మండపం వద్ద ఇటువంటి దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని హెచ్చరించారు.పై విషయాలన్నిటికి కమిటీ సభ్యులదే బాధ్యత ఇందులో ఏది రూల్ ప్రకారం జరగకపోయినా, అక్కడ గొడవపడిన వాళ్లతో పాటు కమిటీ సభ్యులు కూడా ముద్దాయిలు అవుతారని ఏ సి పీ దుర్గారావు వివరించారు.

## వినాయక చవితి పందిళ్ళ నిర్వహణ కమిటీ సభ్యులే నా సైన్యం

**అందరి సహకారం తో ఆనందంగా ఈ వేడుకలు ప్రశాంతంగా జరగాలి**

**కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ ఎస్ చిన్న కొండలరావు**

విజయవాడలో తన పరిధిలో నే ఎక్కువగా సుమారు 470 పండిళ్లలో వినాయక చవితి వేడుకలు ఘనంగా చేయడానికి నిర్వాహకులు ముందుకు వచ్చారని పోలీసులు నిబంధనలు ప్రకారం 350 పందిళ్లకే అనుమతులు మంజూరు చేయడం జరిగిందని సి ఐ కొండలరావు తెలిపారు. ఐతే తనకు పందిళ్ళ వద్ద తగినంత బందోబస్తు ఏర్పాటు చేయడానికి సిబ్బంది కొరత లేకుండా పందిళ్ల నిర్వహణ కమిటీ సభ్యులే సిబ్బంది గా తన సైన్యంగా పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వందలాది మంది వినాయక చవితి పందిళ్లు నిర్వాహకులు పాల్గొన్నారు. ఏ సి పీ దుర్గారావు తో పాటుగా సి ఐ కొండలరావు, ఎస్ ఐ పద్మారావు, ట్రైనీ ఎస్ ఐ లు సన్యాసి నాయుడు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ

● పర్యావరణహితమే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం ● ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్
● కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినాయక చవితి , పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కూటమి నేతలతో కలిసి భవానిపురం , శివాలయం సెంటర్ లో ఉచితంగా వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు పర్యావరణహితమే లక్ష్యంగా శివాలయం సెంటర్ లో 500 వందల వినాయకుడి మట్టి ప్రతిమలను అందజేసినట్లు తెలిపారు. ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనతో మట్టి వినాయక ప్రతిమలను అందిస్తున్నట్లు తెలిపారు.మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా కాలుష్యం నుంచి భావితరాలను కాపాడవచ్చు అని పర్యావరణహితంగా పండుగలు చేసుకునే వాతావరణం కల్పించడం తమ ఉద్దేశమని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు..గణనాథుడి ప్రతిమలతో పాటు వినాయక వ్రత సంకల్ప పుస్తకాలను ఉచితంగా అందించారుఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు అవ్వారు బుల్లబ్బాయి, పచ్చవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి , పైలా సురేష్, పచ్చిపులుసు శివప్రసాద్, దేవిన హరిప్రసాద్, కాకర్ల సురేష్, ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ) సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు పెట్టాలి.

**మనోభావాలను ప్రభుత్వం గుర్తించాలి**

**రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్**



**విజయవాడ ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డిమాండ్ చేసారు. మంగళవారం విజయవాడ లో గాంధీనగర్ లో ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కాపు జేఏసీ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాకు వంగవీటి నామకరణం డిమాండ్ తో జరిగిన సమావేశానికి చందు జనార్దన్ అధ్యక్షత వహించారు. పేద బడుగు వర్గాల పెన్నిధి ఎస్ సి,ఎస్ టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా నామ కరణం కృష్ణా జిల్లాకు చేయాలని చందు జనార్దన్ తీర్మానం ప్రవేశ పెట్టగా సమావేశం ఏక గ్రీవంగా ఆ మోధించింది.రాష్ట్రంలోవివిధ జిల్లాలకు సంస్థల కు ఇప్పటికే మహెూన్నత వ్యక్తుల పెర్లు పెట్టారని వారిని గౌరవిస్తామని ఆహ్వనిస్తామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాపు లను పెద్దన్న పాత్ర పోషించమని అన్నారు. తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో కలిపి రాజ్యాధికారం తథ్యం అనిపిలుపు నిస్తే వారి ఆదేశాలతో కాపులు పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చారని చందు జనార్దన్ తెలిపారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం తేగా తద్వారా కేంద్రం లో అధికారం తెవడానికి కూటమి కారణం అయ్యిందని ఈ విజయం పెద్దన్న పాత్ర పోషించడం ద్వారానే సాధ్యం అయ్యిందని గుర్తు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పెద్దలు పవన్ కళ్యాణ్, గౌరవ మంత్రి వర్యులు నారా లోకేష్ లక్షలది వంగవీటి రంగా అభిమానుల మనోభావాలను గౌరవించి కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా నామకరణం చెయ్యాలని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామంలో వంగవీటి రంగా విగ్రహం ఉన్న పరిస్థితి నెలకొందని నేటి యువత రంగా పట్ల అభిమానం పెంచుకొని గ్రామాల్లో ప్రతి బజార్ లో ఒక విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అటువంటి నాయకుడ్ని గౌరవించు కోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని కోరారు. సూచించారు. జేఏసీ సమావేశం లో పాల్గొన్న ప్రతి నాయకులు కృష్ణ జిల్లాకి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కోరారు.ఈ సమావేశం లో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,చెన్ను పాటి శ్రీనివాస్, మా ఆర్ట్స్ అధినేత లు చంటి, బాబీ, నీలిబండ్ల బాల, రాజనాల బొజ్జి,రామాయనపు సాంబయ్య,నీలిబండ్ల రాజు,నేరుసు కృష్ణాంజనేయులు, పోరుమామిళ్ళ ఈశ్వర్, చందు భావ నారాయణ,శశి భూషణ్, పెన్నేటి దామోదర్, గంటా సాయి వర ప్రసాద్,ఆకుల తిరుమల రావు, కామ్మేల రజిని, తన్నేరు శివశంకర్, నీలిబండ్ల రాజు,కటకం ధర్మారావు, కొప్పుల వెంకట్,కొక్కిరాల సంజీవ్, నరహరి,కేతినీడు భాస్కర్,మసా బత్తుల శ్రీనివాస్,కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్,పెద్దిరెడ్డి అనిత, పెద్దిరెడ్డి రమణ,కంది నాయుడు, కాళ్లపాలెం బుజ్జి,ముళ్ళపూడి నాగేశ్వర రావు, రాంబాబు, లంక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ లను కలిసిన మత్స్యకార నాయకులు

### సమస్య పరిష్కారానికి హామీ



**కాకినాడ, ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం చిన గొల్లపాలెం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిల వద్ద అన్ లోడింగ్ లో స్థానిక మత్స్యకారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించేందుకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనలు మేరకు యు. కొత్తపల్లి కి చెందిన మత్స్యకార సంఘాల నాయకులు మంగళవారం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లతో భేటీ అయ్యారు. ఇదే సమస్యపై గత శనివారం మత్స్యకార నాయకులు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తో చర్చించగా, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వరప్రసాద్ తో ఫోన్లో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు, దీంతో ఎంపీ ఉదయ్ సూచనల మేరకు మత్స్యకార నాయకులు ఇరువురిని కలిసి చర్చించగా, త్వరలోనే ఇరుపక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లు హామీ ఇచ్చారని మత్స్యకార సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా విజయ్ కుమార్, అమీనాబాద్ సర్పంచ్ నక్కా చినబాబు, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి జాన్, నాయకులు సూరాడ నాగేశ్వరరావు, ఉమ్మడి జగన్నాథం, కొవ్వూరి నూకరాజు, రామిశెట్టి ఆనందరావు,మాదాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీ సహస్ర కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు వారి ఆధ్వర్యంలో మంగళవారం భక్తులకు వినాయక చవితి సందర్భంగా వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవర సురేష్ బాబు , పులి శ్రీనివాస్ రావు , పులిపాటి గోపాల్ రావు , మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## భవానిపురం ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విఘ్నేశ్వరుడు అనుగ్రహం తో ఇంటింటా శుభాలు, విజయాలు కలగాలని, ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు నిండేలా దీవెనలు లభించాలని, విఘ్నేశ్వరుని పూజించడం ద్వారా అందరీ జీవితంలో కష్టాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయినీ భవానిపురం పోలీసు స్టేషన్ సి ఐ ఉమామహేశ్వరరావు అన్నారు. వినాయక చవితి పర్వదినం ప్రజలకు ఆనందం నింపాలని, ప్రతి ఇంటిలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షిస్తు, భవానిపురం ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ ఉమామహేశ్వరరావు. ఆకాంక్షించారు.

## పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు:






**విజయవాడ పశ్చిమ ఆగస్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ %ు% టెక్నాలజీ కళాశాల , విజయవాడలో వినాయక చవితి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో, మంగళవారం వైభవంగా మధ్యాహ్నం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి చిత్త విజయశ్రీ , విచ్చేసి వేడుకలకు విశిష్టతను తెలియజేసారు. అలాగే డా. చిత్త అమర్ సుధీర్ (సెక్రటరీ), డా. శరవణ కుమార్ (ప్రిన్సిపాల్), డా. పతంజలి శాస్త్రి (వైస్ ప్రిన్సిపాల్), డా. కల్యాణి (సైకాలజిస్ట్), ఏ ఐ ఎమ్ ఎల్ విభాగాధిపతి శ్రీమతి నవ్య శ్రీ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో విద్యార్థులు పర్యావరణహిత వినాయక విగ్రహాలను రూపొందించి ప్రదర్శించారు. అదేవిధంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే ప్రసాదం తయారీ పోటీ నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తీన్ మార్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడి ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమం ప్రార్థనలు, ప్రసాదం పంపిణీతో ముగిసింది. విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకులు అందరూ కలిసి వినాయకుని ఆశీర్వాదాలతో జ్ఞానం, ఐశ్వర్యం, విజయాలు పొందాలని కోరుకున్నారు.

## మట్టి విగ్రహాలనే వాడదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి**



**జగ్గయ్యపేట ఆగష్టు 26 (వార్తప్రభ)** బుధవారం జరుపుకోబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక విజ్ఞాన్ స్కూల్ లో వినాయక చవితి వేడుకలు జరిగాయి . విద్యార్థులు గణేశుని ఆకృతిలో కూర్చొని చేసిన విన్యాసం అద్భుతంగా ఉంది. విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేసారు . మట్టి విగ్రహాలనే వాడడం – పర్యావరణాన్ని కాపాడుదాం. రసాయన విగ్రహాలను వదిలేద్దాం – జీవకోటిని బ్రతికిద్దాం. చెరువు మట్టినే వాడదాం – జల సంరక్షణ చేపడదాం, విఘ్నేశ్వరుని కోసం మా భవిష్యత్తుకు విఘ్నాలు కలిగించొద్దు పరిమాణం వద్దు – భక్తి భావం ముద్దు అంటూ స్లోగన్లు పలికారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ వినాయక చవితి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించటానికి, చాల తేలికగా నీళ్ళలో కరిగిపోయే బంక మట్టితో చేయబడిన , సహజ రంగులతో అలంకరిచబడిన విగ్రహాలనే పూజించాలని , ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో , రసాయనాలతో కూడిన రంగులతో తయారు చేయబడిన విగ్రహాలను పూజించటం వలన వాతావరణం ఎంతో కాలుష్యం అవుతున్నదని , నిమజ్జన సమయంలో అవి నీళ్ళలో కరగక నదులు , కాలువలు కాలుష్యం అవుతున్నాయని , తమ ఇళ్ళలో మట్టి తో చేయబడిన విగ్రహాలనే పూజించి , నీటి కాలుష్యాన్ని అరికట్టి , పర్యావరణాన్ని పరిరక్షించాలని తద్వారా, భగవంతుని కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు .

# ప్రభుత్వ మరియు దాతల సహకారంతో.....
# శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థాన అభివృద్ధి

**మార్కాపురం, ఆగస్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక "బీసీ భవన్" లో జరిగినటువంటి సమావేశంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఎలక్షన్ బాబు ఆలయ సందర్శన చేసి కాటమరాజు ముందే ఆలయం వద్ద సుమారు పది లక్షల రూపాయలతో 30 స్తంభాల తో విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడమే కాక, సుమారు 18 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేని విషయాన్ని కూడా ఇన్చార్జి దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి కి రికమండేషన్ లెటర్ ఇచ్చినారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఒంగోలు పార్లమెంటు సభ్యుల వారిని వ్యక్తిగతంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించి ఆలయం వద్ద ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతోపాటు ప్రతి గురువారం ఆదివారం రోజుల్లో సుమారు 500 మంది భక్తులు ఆలయ సందర్శన చేసుకుంటున్న విషయాన్ని చెప్పి, తిరుణాల సందర్భంగా సుమారుగా 1,50,000 మంది భక్తులు ఆలయానికి విచ్చేయుచున్న విషయాన్ని కూడా తెలియపరచడమైనది. వస్తున్నటువంటి భక్తులకు త్రాగునీటికి తీవ్రమైనటువంటి అసౌకర్యం ఉన్న విషయాన్ని ఎంపి గారి దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు తక్షణమే స్పందించి ఆరు లక్షల రూపాయలు కేటాయిస్తూ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మరియు ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయడం కోసం కేంద్ర గ్రామీణ మరియు టెలికం శాఖ మంత్రి గుంటూరు పార్లమెంట్లు సభ్యులు అయినటువంటి పెమ్మసాని చంద్రశేఖర్ కి లేఖను రాయడం జరిగింది. అటు పిమట



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు రాజ్యసభ సభ్యులుగా ఉన్నటు వంటి ప్రముఖ పారిశ్రామికవేత్త యాదవ ఉన్నతి కోసం తన వంతు సహకారాన్ని అనునిత్యం అందిస్తున్నటువంటి బీద మస్తాన్ రావు యాదవ్ ని కూడా కలిసి ఆలయం వద్ద ఏర్పాటు చేయవలసినటువంటి ఇంటర్నెట్ సౌకర్యం గురించి మరియు సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయవలసినటువంటి పరిస్థితుల గురించి వివరించడం జరిగింది. అందుకు స్పందించినటువంటి బీదా మస్తాన్ రావు యాదవ్ ఎంపీ రాజ్యసభ గారు తాను వీలు చూసుకుని ఆలయం సందర్శనకు వస్తానని అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుని తనవంతుగా చేయగలిగినంత సహకారం ఆలయానికి అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కేంద్రమంత్రి టెలికాం శాఖ పెమ్మసాని చంద్రశేఖర్ తో మాట్లాడి త్వరితగతిన ఇంటర్నెట్ సదుపాయం కోసం ప్రయత్నం చేపిస్తానని తెలియజేశారు. మరియు 24వ తేదీ ఆగస్టు నెలలో ఆలయ పరిసరాలు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అటువంటి సంకల్పంతో కమిటీలో గతంలో తీసుకున్నటువంటి నిర్ణయానికి అనుకూలంగా విజయవాడ నుంచి సీసీ కెమెరాల డిస్ట్రిబ్యూటర్ని పిలిపించి ఆలయ సందర్శనకు వెళ్లినటువంటి ఆలయ కమిటీ చైర్మన్ ప్రధాన కార్యదర్శి మరికొందరు సభ్యులు వారికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసినటువంటి ప్రాంతాలన్నీ చూపించి ఎస్టిమేషన్ అడగడం జరిగింది... త్వరలో సోలార్ ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే అంశం మీద ఎస్టిమేషన్ వచ్చిన తర్వాత చేయవలసిన పనుల గురించి ఈరోజు సమావేశంలో చర్చించడం అయినది. అదేవిధంగా అర్ధవీడు మండలం మాగుటూరు తండా వరకు ఉన్నటువంటి ఏపీ ఫైబర్ నెట్ కేబుల్ ను శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయం వరకు తీసుకొని వచ్చుటకు సంబంధిత అధికారులతో మాట్లాడేందుకు ఆ సదుపాయం లేని పరిస్థితులు ఉంటే దేవస్థాన కమిటీ తరఫున ఆ కేబుల్ ను ఆ సౌకర్యాన్ని మొత్తాన్ని ఏర్పాటు చేయుటకు ఆర్థిక భారాన్ని తామే మోయవలసి ఉంటుంది అన్న విషయాన్ని కూడా నేటి సమావేశంలో చర్చించడం అయినది. త్వరలో రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్ర స్థాయి యాదవ సంఘాల ప్రముఖులను కలుపుకొని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు సహకారంతో కేంద్ర మంత్రి సంబంధిత అంశాల మీద అభ్యర్థిస్తామని కూడా ఈ సమావేశంలో తీర్మానించడం అయినది. నేటి ఈ ఆలయ కమిటీ కార్యవర్గ సమావేశంలో కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్,ఆలయ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, కమిటీ సభ్యులు బొరిగోర్ల గాలయ్య యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవ్,నక్క శ్రీనివాస్ యాదవ్, రాగాల ఈశ్వర్ యాదవ్, గొర్ల రామయ్య యాదవ్ చింతలపూడి పెద్దిరాజు యాదవ్ కుర్ర శివ యాదవ్, కుర్ర ఏడుకొండలు యాదవ్ పాల్గొన్నారు.

## ఉచితంగా మట్టి వినాయక విగ్రహ ప్రతిమలు పంపిణీ చేసిన పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్.



**మచిలీపట్నం ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింగరాజు భారతి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను కళాశాల ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ గణేశా నినాదంతో ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె వెల్లడించారు. మట్టి విగ్రహాల పంపిణీ ను ప్రకృతి ప్రేమికులు అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల వలన సమాజంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల అధ్యాపకులు , సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు చెక్ పెట్టేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 26(వార్తాప్రభ)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలు మేరకు బాపులపాడు మండలంలోని రేమల్లే గ్రామంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ,క్లస్టర్ ఇన్చార్జి కలపాల కుమార్,బ్యాంక్ డైరెక్టర్ తిరువీధి మరియదాసు, నాయకులు గుడివాడ విజయానంద్, కలపాల రాధాకృష్ణ,కొనకాల దుర్గారావు,వడ్లపట్ల శివరామకృష్ణ,తొమ్మండ్రు వంశీ,సొంగ భాస్కర్,రాపర్ల మధు,బెజవాడ శివనాగప్రసాద్, యనమదల బ్రహ్మయ్య,పెద్ది కృష్ణ చైతన్య,తొమ్మండ్రు మహేశ్, దొండపాటి కాసులు, పరికల రాంబాబు,గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 26(వార్తాప్రభ)**మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో మన గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతోస్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ చేశారు.ఈ స్మార్ట్ రైస్ కార్డులను క్యూఆర్ కోడ్ ఆధారంగా తయారు చేశారు. కొత్త కార్డులపై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే, కార్డుదారుని గురించిన సమాచారం లభిస్తుంది.స్మార్ట్ రైస్ కార్డులో ఉండే సమాచారంకుటుంబ సభ్యుల వివరాలు, పేరు, లింగం, వయస్సు, యజమానితో సంబంధం, మరియు ఈ కేవైసీ స్థితి, రేషన్ అర్హతలు సరుకులు మరియు వాటి పరిమాణం. రేషన్ డ్రా చేసిన స్థితి తీసుకున్న రేషన్ పరిమాణం, షాప్ వివరాలు, మరియు సమయం.స్మార్ట్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులు. బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, బాపులపాడు గ్రామ ఉప సర్పంచ్ దుట్ట శివన్నారాయణ,హనుమాన్ జంక్షన్ టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జి చిన్నాల లక్ష్మీనారాయణ, బీజేపీ



నాయకులు తోట మురళీధర్, చెరుకూరి హరికృష్ణ, దాసరి బెనర్జీ, కర్ర ప్రసాద్ పాల్, కడవకొల్లు రాజేష్, షేక్ సత్తార్, వరిగంజి కిషోర్,పొట్లూరి ఫణి, తాడిశెట్టి శ్రీను, లంక శివ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ఆదేశాలతో ముళ్ళకంప తొలగింపు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇబ్రహీంపట్నం లో ముస్లిం స్మశానవాటికలో పిచ్చి మొక్కలు, ముళ్లకంప పెరిగిపోయి కార్యక్రమాలు చేసుకోవడానికి ఇబ్బందిగా మారింది. ముస్లిం సోదరులు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కు పరిస్థితి వివరించారు. దీంతో వెంటనే స్పందించిన చైర్మన్ జెసిపి సహాయంతో ముళ్ళకంపను తొలగించారు. అదేవిధంగా పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని షాది ఖానా వద్ద పిచ్చి మొక్కలు పెరిగిపోయి. వాటిని కూడా జెసిబి తో తొలగించారు. స్వయంగా దగ్గరుండి చైర్మన్ పనులను పర్యవేక్షించారు. దీంతో అడిగిన వెంటనే స్పందించిన చైర్మన్ కు ముస్లిం సోదరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్, రఫీ,ఖాదర్,బుడే తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగకు ముస్తాబైన నగరం

**పూజా సామాగ్రి వ్యాపారస్తులతో కిక్కిరిసిన రోడ్లు.**



**మచిలీపట్నం ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం స్థానిక జిల్లా కోర్టు సెంటర్, లక్ష్మీ టాకీస్, రేవతి సెంటర్ ,బస్టాండ్ సెంటర్, రాజా గారి సెంటర్, కోనేరు సెంటర్, బృందావన్ టాకీస్ సెంటర్ లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని , నగరంలో గణపతి నవరాత్రుల పండగ వాతావరణం నెలకొంది. పండుగకు కావలసిన పూజ సామాగ్రి అమ్మటానికి రోడ్లకు ఇరువైపులా వ్యాపారస్తులతో రోడ్లు కిటకిటలాడాయి. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని కుమ్మరిగూడెం, గాంధీ బొమ్మ రోడ్డు వద్ద ఎప్పటినుంచో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు . ఆర్డర్ పై చేయు వినాయక ప్రతిమలు పర్యావరణానికి అనుకూలంగా మట్టితో తయారు చేశారు. మంగళవారం మధ్యాహ్నం నుండి పర్యావరణం ప్రతికూలంగా ఉండడంతో వ్యాపారస్తులు తమ పెట్టుబడులు వస్తాయో లేదోనని ఆలోచన ఉన్నారు. ఈ సంవత్సరం వ్యాపారం ఎలా ఉంటుందో తెలియక, లాభాల కోసం గణేష్ మహారాజ్ కీ జై అంటూ మొక్కుతున్నారు. అనేక రకమైన ఆకృతులలో గణేష్ ప్రతిమలను తయారు చేశారు. కొంతమంది మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేయగా మరి కొంతమంది కృత్రిమ విగ్రహాలను తయారు చేస్తున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడి విగ్రహాలే వాడాలి అని ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క కాలుష్య నివారణ కొరకు కెమికల్స్ తో కూడిన రంగులను వాడవద్దని తెలియజేస్తున్నారు. వీటన్నిటిని తట్టుకొని వినాయకుని మట్టి విగ్రహాలను వినియోగదారులకు అమ్మకాలు చేస్తున్నారు. కాగా వినాయక చవితి పండుగ సందర్భంగా పూజ సామాగ్రి పూలు, పండ్లు, పత్రి ధరలను విపరీతంగా పెంచారు. మంగళవారం మధ్యాహ్న సమయంలో వాతావరణంలో పెను మార్పులు సంభవించడంతో కొద్ది పాటి వర్ష ప్రభావం నెలకొంది. ఇదే వర్షసూచన పండుగ బుధవారం నాడు సంభవిస్తుందేమోనని భయాందోళనలో వ్యాపారస్తులు అందినంత దండుకుంటున్నారు.

## వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన చైర్మన్ చలసాని




**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 26(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వినాయక చవితి పురస్కరించుకొని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ చలసాని ఆంజనేయులు పర్యావరణ పరిరక్షణ నిమిత్తం 500 మట్టి వినాయకుడి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మూర్తి, నందిగం వెంకటేశ్వరరావు, హనుమంతు నాగేశ్వరరావు, కొల్లి బుష్యారావు, గుమ్మడి శేషగిరిరావు, రాపర్ల మురళి, చలమలశెట్టి రమేష్, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ప్రసాదానికి 50,116/- వితరణ



**జగ్గయ్యపేట ఆగష్టు 26 (వార్తప్రభ)** మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగుచున్న నిత్య అన్నదాన ప్రసాదానికి జగ్గయ్యపేట వాస్తవ్యులు లంక పాండురంగరావు- సామ్రాజ్యం దంపతులు వారి కుమారులు రూ. 50,116/- రూపాయలు విరాళముగా అందజేసినారు. వారికి ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది శ్రీ స్వామివారి ప్రసాదములు, శేష వస్త్రములు అందజేయడం జరిగినదని ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తెలియజేసి ఉన్నారు.

## బంటుమిల్లిలో ఎరువుల దుకాణాల విస్తృత తనిఖీ...



**కృత్తివెన్ను ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బంటుమిల్లి లోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను మంగళవారం బంటుమిల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ రమాదేవి, మరియు బంటుమిల్లి ఇంచార్జ్ తాసిల్దార్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. సరైన రికార్డ్ మెయింటైన్ చేయనందుకు 6.05 మెట్రిక్ టన్నుల ఎం ఓ పి ,217800 విలువ గల నిల్వలను అమ్మకాలు నిలిపివేశారు. ఈ తనిఖీల్లో బంటుమిల్లి వ్యవసాయ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారి బి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు....

# చెవుటూరు సొసైటీలో పారదర్శకంగా ఎరువులు విక్రయం-పిఏసిఎస్ చైర్మన్ ఈమని మురళీకృష్ణ

- ఎరువులు బ్లాక్లో విక్రయిస్తున్నారన్నది అవాస్తవం
- కావాలనే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ ఈమని మురళీకృష్ణ

**జి.కొండూరు: ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని చెవుటూరు సొసైటీ( పిఏసీఎస్ )లో పారదర్శకంగానే ఎరువులు విక్రయిస్తున్నట్లు ఆ సొసైటీ చైర్మన్ ఈమని మురళీకృష్ణ అన్నారు.చెవుటూరు ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూఎరువులు అధిక ధరలతో పాటు బ్లాక్ లో విక్రయిస్తున్నారన్నది అవాస్తవం అన్నారు. కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మురళీకృష్ణ స్పష్టంచేశారు. చెవుటూరు సొసైటీ పరిధిలో ఆత్కూరు, వెంకటాపురం, చెవుటూరు గ్రామాల్లో సుమారు 1600 మందికి పైగా రైతులు దాదాపుగా 3500 ఎకరాల ఆయకట్టులో వరి, మిర్చి, పత్తి తదితర పంటలు సాగు చేస్తున్నారన్నారని వెల్లడించారు. దీనికి సంబంధించి 300 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, ప్రస్తుతానికి 112 మెట్రిక్ టన్నుల ఎరువుల తమ సొసైటీకి కేటాయించినట్లు పేర్కొన్నారు.



**సక్రమంగానే ఎరువుల పంపిణీ:** స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషితో రైతులందరికీ సక్రమంగా ఎరువులు అందాలనే దృఢనిశ్చయంతో తగు చర్యలు తీసుకున్నట్లు మురళీకృష్ణ తెలిపారు. 270 కట్టలను సుమారు 80 మందికి పైగా రైతులకు బయోమెట్రిక్ ద్వారా పకడ్బందీగా పంపిణీ చేసినట్లు తెలియజేశారు.డి.ఏ.పిని అందరికీ అవసరాన్ని బట్టి అందజేసినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలపై తాము బహిరంగ విచారణకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఎరువులు కొరతగా ఉన్న నేపథ్యంలో తమని, ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని కొందరు వ్యక్తులు తమపై కావాలని విషపూరిత దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువు లు కొనుగోలు చేసిన రైతుల వివరాలను విలేకరులకు చూపించారు.మరోవైపు వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మురళీకృష్ణ ఆరోపించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి ధైర్యం ఉంటే వారు చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు.అధికారుల సమక్షంలోనైనా సరే తమ నిజాయితీ, పారదర్శకంగా జరిగిన ఎరువుల విక్రయాలు పంపిణీ గురించి, వివరాలు తెలిపేందుకు సిద్ధమన్నారు.చేతిలో ఫోన్, అందులో సోషల్ మీడియా ఉంది కదా అని గుడ్డ కాల్చి మీద వేసి, తమపై బురద జల్లుతూ వైసీపీ నాయకులు శు నకానందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు.ఎరువుల బ్లాక్, అధిక ధరలకు విక్రయాలు, రేషన్ బియ్యం మాఫియా అంటూ వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై చట్టప్రకారం సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు జి.కొండూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సొసైటీ అధ్యక్షులు ఈమని మురళీకృష్ణ వెల్లడించారు.మరోవైపు చెవుటూరు సొసైటీ రైతులు మాట్లాడుతూ అందరికీ సక్రమంగానే ఎరువుల పంపిణీ జరిగిందని,తాము అధిక ధరలకు కొనుగోలు చేయలేదన్నారు.

## ఈలప్రోలు గ్రామం లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం

**మొదటి అందుకున్న ఐదవ వార్డు సభ్యులు కడియాల నాగేశ్వరరావు**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని ఈలప్రోలు గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కరణం రంగయ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో, టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య సూచనలతో మంగళవారం కార్డుల పంపిణీ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఐదో వార్డు సభ్యులు కడియాల నాగేశ్వరరావు 1 కార్డును అందుకున్నారు. సచివాలయ మరియు రెవెన్యూ సిబ్బంది ద్వారా ఇంటింటికి రేషన్ కార్డు అందిస్తామని తెలిపారు.ఈ గత ప్రభుత్వంలో రేషన్ పంపిణీ అక్రమాలకు పాల్పడ్డారని, స్మార్ట్ కార్డులతో రేషన్ పంపిణీ విధానంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు కడియాల వెంకటరావు, డిప్యూటీ ఎండిఓ మనోజ్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేజర్లలో రైస్ స్మార్ట్ కార్డులు పంపిణీ



**చేజర్ల ఆగష్టు 26 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపా లనలో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో చేజర్ల మండల కేంద్రంలో మంగళవారం నెల్లూరు జిల్లా టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి మండల టీడీపీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి చేజర్ల మండల టీడీపీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయటం జరిగింది.తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని పేర్కొన్నారు

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపల్లి క్రాంతి హై స్కూల్ విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. రెండు రోజులుగా తయారుచేసిన ప్రతిమలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ ప్రతిమల తయారీలో మట్టిలో ఆకుకూరల విత్తనాలు ఉంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పూజా కార్యక్రమాలు తర్వాత పెరట్లో కానీ కుండీలో కానీ నిమజ్జనం చేస్తే ఆకుకూరల మొక్కలు పెరిగి చక్కటి పౌష్టికాహారం లభిస్తుందన్నారు. చెరువులు, నదులు, బావులలో విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం జరిగి అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల నుంచి వినాయక చవితికి ముందు తమ విద్యార్థులు మట్టి ప్రతిమలు తయారు చేస్తున్నారని తెలిపారు. ఎంతో సృజనాత్మకతతో ఈ ప్రతిమలను తయారు చేస్తున్నట్లు వివరించారు. మట్టి ప్రతిమలు తయారుచేసిన విద్యార్థులే తల్లిదండ్రులకు పంపిణీ చేశారు.

# చల్లపల్లిలో చవితి సన్నాహక కోలాహలం.



**చల్లపల్లి: అవనిగడ్డ: ఆగష్టు 26(వార్తాప్రభ ప్రతినిధి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా ద్రవ్యాలు , వినాయక ప్రతిమల స్టాల్స్ ఏర్పాటుతో చల్లపల్లి కోలాహలంగా మారింది.పండుగ సందర్భంగా స్వామి వారి పూజా కార్యక్రమానికి అవసరమైన పత్రి,పూలు , వినాయక ప్రతిమలు,పండ్ల దుకాణాలు చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంతో ప్రధాన వాణిజ్య కేంద్రమైన చల్లపల్లి ప్రధాన రహదారులు కోలాహలంగా మారాయి.జన సంచారంతో చల్లపల్లిలో పండుగ సందడి ముందే ప్రారంభమైంది.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించండి



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 26(వార్తాప్రభ)** జన సేన పార్టీ హనుమాన్ జంక్షన్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ అహమ్మద్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ చలమలశెట్టి రమేష్ బాబు మట్టి గణపతి విగ్రహాలను నాలుగు రోడ్ల కూడలిలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి గంగాధరరావు , పరుచూరి సుజిని, మద్దా జయరాణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పురుగుల పెంపకపు షెడ్ శుభ్రపరచు విధానంపై అవగాహన



**కిర్లంపూడి ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవారం గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించుచున్న మేరా రేషం మేరా అభిమానం అనే కార్యక్రమం సి ఎస్ బి సైంటిస్టు ఈ.భువనేశ్వరి ఆధ్వర్యంలో జ్యోతుల ప్రభు షెడ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి టి.రాజేంద్ర ప్రసాద్ బాబు మాట్లాడుతూ పట్టు పండించుటలో రియరింగ్ షెడ్ ను శుభ్రపరచుట చాలా ముఖ్యమని ఐదు కేజీల బ్లీచింగ్ 1/2 కేజీ గొల్లముగ్గు 200 లీటర్ల నీటికి కలిపిన బ్లీచింగ్ ద్రావణాన్ని ఉపయోగించి షెడ్డును శుభ్రపరుచుకోవాలని సూచించారు రెండవ సారి శుభ్రపరుచుకునేటప్పుడు అగ్ని అస్త్ర లేదా సిరిఫడ్ వంటి డిసిఇన్ఫెక్ట్స్ తో తగిన కాలవ్యవధిని పాటించి తదుపరి ఉపయోగించినట్లయితే రసాయనక చర్య జరిగి క్రిమిసంహారక చర్యలు పూర్తిగా జరుగుతాయని సూచించారు. ఈ సందర్భంగా సి ఎస్ బి సైంటిస్టు ఈ.భువనేశ్వరి మాట్లాడుతూ రేరింగ్ గదిని మంచినీటితో శుభ్రం చేయకూడదు అని ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన డిసిన్ఫెక్ట్స్ తో మాత్రమే శుభ్రం చేయాలని పట్టుపురుగులు జ్వరం నుండి బయటకు వచ్చిన వెంటనే విజేత వంటి డిసిన్ఫెక్షన్ చల్లాలని వాతావరణ పరిస్థితులను అనుసరించి ప్రతి రెండు రోజులకు ఒకసారి గుల్ల ముగ్గును బెడ్ పై చల్లాలని ,మరీ ముఖ్యంగా మార్కెట్లకు గూళ్లను పంపినప్పుడు ప్యూపా దశ పూర్తయిన తర్వాత మాత్రమే మార్కెట్కు పంపి అధిక ఆదాయాన్ని రైతులు పొందాలని సూచించారు పట్టు పరిశ్రమ అనేది కుటీర పరిశ్రమ అని దీనిలో కుటుంబ సభ్యులు భాగస్వామ్యం చాలా అవసరం అని అందిన మహిళల పాత్ర చాలా ముఖ్యం అని అని తెలియజేశారు. ఈ విషయంపై రైతులు మాట్లాడుతూ వారికి ఈ సెరికల్చర్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఉపయోగంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 40 మంది పట్టు రైతులు శిక్షణ పొందారు. చేబ్రోలు టీఎస్సీ అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ కె.సత్యనారాయణ పెద్దాపురం టెక్నికల్ ఆఫీసర్ డివి.రమణ టెక్నికల్ అసిస్టెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ ఆగస్టు 26 (వార్తా ప్రభ)** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు చౌరస్తాలో మట్టి వినాయక విగ్రహాల పంపకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని ఆమె చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాల ను ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని దీని మూలంగా పర్యావరణ పరిరక్షణకు ఈ మట్టి వినాయకులు దోహదపడతాయని ఆమె అన్నారు. ఇలాంటి విగ్రహాలు చెరువుల్లో నిమజ్జనం చేయడం మూలంగా నీరు ఎలాంటి కలుషితం కాకుండా పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ పండుగలు అనేవి మన యొక్క సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఇంట ఆనందాన్ని సుఖ సంతోషాలను ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు. పండుగలు అనేది, అందరికీ ఆనందాన్ని అందించాలి కానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని ఆమె తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశంలో ఉన్న అన్ని మతాలకు అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది కలవకుండా మతసామరస్యమైన విధంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు, వినాయక విగ్రహ ఆరాధకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ చేసిన గడ్డం రాంబాబు యాదవ్



**జగ్గయ్యపేట ఆగస్టు 26(వార్తాప్రభ)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆదేశాలతో పట్టణంలోని ఏడవ వార్డు ఆర్టీసీ కాలనీలో స్మార్ట్ రైస్ కార్డులను గడ్డం రాంబాబు యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మార్ట్ రైస్ కార్డులను క్యూఆర్ కోడ్ ఆధారంగా తయారు చేశారని. కొత్త కార్డులపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే, కార్డుదారుని గురించిన సమాచారం లభిస్తుందని.స్మార్ట్ రైస్ కార్డులో ఉండే సమాచారంకుటుంబ సభ్యుల వివరాలు, పేరు, లింగం, వయస్సు, యజమానితో సంబంధం, మరియు ఈ కేవైసీ స్థితి, రేషన్ అర్హతలు సరుకులు మరియు వాటి పరిమాణం. రేషన్ డ్రా చేసిన స్థితి తీసుకున్న రేషన్ పరిమాణం, షాప్ వివరాలు, మరియు సమయం ఉంటాయని తెలియజేసారు. స్మార్ట్ కార్డుల పంపిణీలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, వీఆర్వో పద్మ, షేక్ మౌలాలి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల వితరణ





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 26, (వార్తాప్రభ) :** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రజలకు సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ శాఖ సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లో మంగళవారం ఉచిత మట్టి గణపతులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇప్పటికే చెరువులు, కుంటలు కాలుష్యం తో కలుషితం అయిపోతున్నాయని వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు ఇతర కెమికల్స్ తో చేసిన గణపతులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన జలం మరింత కలుషితమయ్యే ప్రమాదం నెలకొని ఉందని, దానికోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందరికి ఉచితంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, జగదీష్, కోటేశ్వరరావు, గడ్డం గోవర్ధన్ రావు, సూర్యనారాయణ, జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజెందర్ సిబ్బంది రాకేష్, కిరణ్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవ కన్నా మిన్న లేదని చాటిన మహిళామణి మదర్ థెరిస్సా -సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట ఆగష్టు 26 (వార్తప్రభ)**భారతరత్న మదర్ థెరిస్సా 115 వ జన్మదినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని సెయింట్ అన్స్ హాస్పిటల్ వద్ద వారి విగ్రహానికి జనసేన నాయకులతో కలిసి పాల్గొని ఘనంగా నివాళులర్పించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మనం మాట్లాడే ప్రతి పలుకు ప్రేమతో ఉండాలి. మనం ఎక్కడికి వెళ్తే అక్కడ ప్రేమ పంచాలి. అని మదర్ థెరిస్సా మాటలను గుర్తు చేశారు. మానవ సేవ కన్నా మిన్న లేదని చాటిన మహిళామణి మదర్ థెరిస్సా అని అన్నారు. ఈ దేశంలో పుట్టకపోయినా, ఈ దేశంలోని ఆపన్నులు, ఆర్తులు, ఆపదలో ఉన్నవారిని ఆదుకొనుటలో ఆమెను మించిన వారు లేరని. ప్రపంచంలోని గొప్ప మహిళామణులలో ఎవరు అంటే ఆమె పేరు పేర్కొనకుండా వేరొకరి పేరు చెప్పటానికి కుదరదని. అందుకే ఆమె ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన వనిత అనటంలో ఏమాత్రం అతిశయోక్తి ఉండదని తెలిపారు. మదర్ థెరిస్సా చేసిన సేవలకు పద్మశ్రీ, భారతరత్న లాంటి అత్యున్నత పురస్కారాలు అందించారని, అదే విధంగా చేసిన సేవలు శాంతి బోధనలకు ప్రపంచ అత్యున్నత పురస్కారం నోబెల్ శాంతి బహుమతి ఆమెకు ప్రకటించారని తెలిపారు. అలాగే ఈ మాతృమూర్తి మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య రత్నగా పిలువబడే మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ(కొండా) ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు , సర్పంచ్ లు లేళ్ళ హరికృష్ణరెడ్డి , వడ్డే పరమయ్య , మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ(కొండా) , ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తా పురుషోత్తం , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం , జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్ , జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు తునికిపాటి శివ , జనసేన నాయకులు గాదెల రామారావు , భూక్యా రాజా , చిలుకూరి శ్రీనివాసరావు , లక్ష్మిశెట్టి శివరావు , తన్నీరు నాగేంద్ర , మేడూరి వెంకటాద్రి (బబ్లూ) , లింగాల అరవింద్ , దూడ్ల వినయ్ , పుప్పాల భరత్ సాయి , పొన్నంగంటి శ్రీనివాసరావు , కాసర్ల బాలస్వామి , దేవరగట్ల రాజేంద్ర , బండి నరేష్ , మల్లెంపూడి శివ , గొల్లపూడి ముక్తేశ్వరరావు, వేముల రాజు, యెల్లోజీ జాదవ్ , గొర్రెపాటి సుదర్శన్ , షేక్ ఆసిఫ్ , యేసుపోగు కృపారావు , పాటి జగ్గయ్య , కత్తుల వెంకటేష్, శివ లతో పాటు సెయింట్ అన్స్ హాస్పిటల్ యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుక



**కృత్తివెన్ను ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినాయక చవితి వేడుకను ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులచే మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, ఫలహారాలు తీసుకుని వచ్చి వినాయకుని పూజించారు. మట్టి వినాయకుని పూజిద్దాం %-% పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో మట్టి వినాయక విగ్రహాలు చేయమని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. తమ చిట్టి చేతులతో 175 మంది చిన్నారులు మట్టి, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పిండి,పదార్థాల తో చేసిన వినాయక విగ్రహాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అలాగే శివుడు, పార్వతి, వినాయకుడు, కుమారస్వామి వేషాలు ధరించి చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ వారందరికి మెమెంటోలను బహూకరించి అభినందించారు. విద్యార్థినిలు ప్రదర్శించిన భక్తిగీత ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు విధిగా మట్టి వినాయకుని పూజించాలని, యువత అత్యంత ఉత్సాహంగా వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న గాని నిమర్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయకుడు మంచి బుద్ధికి, తెలివితేటలకు ప్రతిరూపమని, విద్యార్థులు ప్రతి పండుగ అంతర్యాన్ని గ్రహించాలని, మన సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలని చెప్పారు. చిన్నప్పటి నుండే పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులకి " వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం ప్రీ- ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ హెచ్.ఎం. ఎన్.శ్రీనివాసరావు , పి ఈ టి కె. శ్రీనివాస రావు , ఎల్ కే జి నుండి 2వ తరగతి వరకు గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి నవరాత్రుల వేడుకలు జరుపుకుందాం- ఎస్ ఐ రామకృష్ణ



**విస్సన్నపేట ఆగష్టు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి సింగిల్ విండో విధానం ద్వారా గణేష్ ఉత్సవ్ నెట్ వెబ్సైట్ ద్వారా పొందుపరిచిన నిబంధనలను ఫుల్ ఫిల్ చేసి అందరూ దరఖాస్తు చేసుకొని ఎన్ ఓ సి మరియు క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకోవాలని ఎస్ ఐ రామకృష్ణ గణేష్ ఉత్సవ మండపాల నిర్వాహకులకు తెలియజేశారు. అనుమతులు లేకుండా పందిళ్లు వేసి విగ్రహాలను ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని, తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని శబ్ద కాలుష్యం వచ్చే డీజేలు సౌండ్ సిస్టలు ఉంచవద్దన్నారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల వద్దకు అక్క చెల్లెమ్మలు అవ్వ తాతలు విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ హాజరై ప్రశాంత వాతావరణంలో వేద పండితుల వేదమంత్రోచరనాలు మధ్య కొండంత దేవునికి పత్రితో పూజలు నిర్వహించుకునేందుకు నిర్వాహకులు అందరూ సహకరించాలన్నారు. సాయంత్రం వరకు 50 మంది దరఖాస్తులు ద్వారా ఎన్ఓసి మరియు క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శశి కుమార్ పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్రా అధ్యాపకుడికి ఉత్తమ ప్రొఫెసర్ అవార్డు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఫార్మా కాగ్నసి, ఫైటో కెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ అవిరినేని రవికుమార్ కు ఉత్తమ ప్రొఫెసర్ అవార్డు లభించింది. సైంటిఫిక్ లారిల్స్ అనే సంస్థ ఈ అవార్డును ప్రధానం చేసింది.సైంటిఫిక్ లారిల్స్ సంస్థ ప్రపంచ రీసెర్చ్ కౌన్సిల్ మరియు భారతదేశ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేత ఆమోదించబడింది. ఫార్మసీ విద్యారంగంలో ప్రొఫెసర్ గా అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ అవార్డును ప్రధానం. ఈ సందర్భంగా నిమ్రా విద్యాసంస్థల అక్కడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, అధ్యాపకులు, సిబ్బంది రవికుమార్ కి అభినందనలు తెలిపారు.

# ఇరిగేషన్ భూములు పరిరక్షించాలి

### ఇరిగేషన్ అధికారులకు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ సూచన



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 (వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి శాంతినగర్ లో ఉన్నటువంటి నీటిపారుదల శాకకు సంబంధించిన భూమిని కొంతమంది కబ్జాలు చేస్తున్నారని స్థానికులు రైతులు జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కు జనసేన పార్టీ నాయకులు అక్రమంగా సంగతి తెలియజేశారు. స్పందించిన చైర్మన్ మంగళవారం నాడు ఆక్రమణలను పరిశీలించారు. సంఘటన స్థలం నుండి ఇరిగేషన్ ఏఈ, తాసిల్దార్ తో మాట్లాడారు. ఇరిగేషన్ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టగుదురు శ్రీను, జనసేన పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, జనసేన పార్టీ నాయకులు ఎర్రంశెట్టి నాని, పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకాన్ని అలవర్చుకోండి



**చేజర్ల ఆగస్టు 26 (వార్తాప్రభ)** యూరియా అధికంగా వాడకం వలన భూమిలో నాత్రజని పెరిగి పంటలకు చీడపీడలు ఆశిస్తాయని ఖర్చులు పెరిగి రైతులు ఆర్థికంగా నష్టపోతారని పొదలకూరు ఏడిఏ శివ నాయక్ అన్నారు.మంగళవారం నెర్నూరు నాగులవెల్లటూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.సమావేశంలో మాట్లాడుతూ నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాల న్నారు.అదేవిధంగా వరి పంట పైన వచ్చు తెగులు పురుగులు యాజమాన్యం పద్ధతుల గురించి రైతులకు వివరించారు.అంతే కాకుండా తమ రైతు యొక్క పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సబ్సిడీ ద్వారా పచ్చ రొట్టె ఎరువులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి జ్యోష్ణ ఏఈఓ సుజాత విఏఏ లు నాగభూషణం శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

# కబ్జా స్థలాలలో బోర్డులు ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 26 (వార్తా ప్రభ ప్రతినిధి)** :కొండపల్లి ఖిల్లా రోడ్డు గుంట కోరి సమీపంలో సుమారు 25 సెంట్లు ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. కొందరు ప్రైవేటు వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించి వెంచర్ వేశారు. విషయం తెలుసుకున్న ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ఆక్రమిత స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు. మున్సిపల్ స్థలం ఎవరో ఆక్రమించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# పర్యావరణానికి మట్టి విగ్రహాలు మేలు చేస్తాయి,

### కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు

**కోదాడ, ఆగస్టు 26 (వార్తా ప్రభ ప్రతినిధి)** ౹ పర్యావరణానికి మట్టి విగ్రహాలు మేలు చేస్తాయని కోదాడ మాజీ సర్పంచ్ ఎరినేని వెంకటరత్నం బాబు అన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్ర తోడ్పాటు

● ఏడాదిన్నరలో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్.



**కాకినాడ, ఆగష్టు 26 (వార్తాప్రభ) :** రాష్ట్రాభివృద్ధికి కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా కాకినాడ జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. చాయ్ పే చర్చ, మల్లాడి సత్యలింగ నాయకర్ విగ్రహానికి నివాళులు, టూటౌన్ సెంటర్ నుండి కార్యకర్తలు, నాయకులతో ర్యాలీ, అనంతరం సూర్యకళా మందిరంలో నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరంగా మాధవ్ విలేకరులతో మాట్లాడుతూ తన పర్యటనలో భాగంగా అనేక వర్గాలను కలిసి సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినాయక పందిళ్లకు ఉచిత విద్యుత్ ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. రాబోయే దుర్గా నవరాత్రులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కాకినాడ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తున్నారన్నారు. కోతకు గురవుతున్న ఉప్పాడ సముద్ర తీరంలో జియో టాగ్ లైన్ నిర్మాణానికి కృషి జరుగుతోందని, మడ అడవులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్రం ద్వారా అనేక పరిశ్రమలు రాష్ట్రానికి రాబోతున్నాయన్నారు. ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ కాలంలో పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మోదీ మూడవసారి అధికారంలోకి వచ్చాక సోలార్ కరెంటు ఉత్పత్తిపై చర్యలు చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం సూర్య గృహ పేరుతో కేంద్ర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇండియా కూటమి రోజుకో అబద్ధం ప్రచారం చేస్తోందని విమర్శించారు. కూటమి పాలన బాగుందన్నారు. కూటమి భాగస్వాములతో కలిసి ముందుకు వెడతామన్నారు. వైసీపీ హయాంలో కాకినాడ స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగమయ్యాయన్నారు. కాకినాడ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు, విద్యుత్ తీగలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కోటిపల్లి రైల్వే లైన్కు తన వాటా నిధులు ఇవ్వని కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, మీడియా ఇంచార్జ్ యెనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా కృష్ణ మోహన్, జిల్లాలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● కూటమి ప్రభుత్వం తలపెట్టే మంచి పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు వినాయకుడు ఆశీస్సులు అందించాలి..



**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** యావత్ ప్రజానీకం.. కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ గణపతి నవరాత్రి మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలియచేస్తూ సందేశాన్ని విడుదల చేశారు. ఆయురారోగ్యాలతో అందరూ క్షేమంగా ఉండాలని గణనాథుడిని వేడుకుంటున్నానన్నారు. కూటమి ప్రభుత్వం, ప్రజానీకం మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు ప్రథమ పూజ్యుడు వినాయకుడు ఆశీస్సులు అందించాలని ఆయన ఆకాంక్షించారు. తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికీ శుభం కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నవరాత్రులన్నీ రోజులు వినాయక మండపాలు కళకళలాడాలన్నారు. విఘ్నాలను అధిగమించి, రాష్ట్రం పురోగమనం సాధించేలా దీవించాలని కోరుకుంటూ మరోసారి ప్రజలందరికీ ఎమ్మెల్యే రాము వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రాము

● ఘనంగా శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం..

● నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము, కూటమినేతలు..



**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక బేతవోలు లోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్గా బుడమ వీర్రాజు, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు దేవ స్థానాల వైభవాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వినాయక చవితి మరియు రాబోవు దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అనంతరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ బుడమ వీర్రాజు, సభ్యులు కంచనపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణి, ముక్కపాటి సూర్యం, బెజవాడ ధనలక్ష్మి, వంగపండు అప్పారావు, గూడపాటి సుధారాణి, శ్రీనివాసరావు, వరలక్ష్మిలను కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కూటమి పార్టీల నాయకులు జగన్మోహన్రావు, సాంబయ్య, పోలాసి ఉమా, సొంటి శ్రీనివాస్, కంచనవల్లి సుబ్రహ్మణ్యం, మజ్జి శ్రీనివాసరావు, సీతారాం, సారథి, బోయిన చంటి, వద్దే గిరి, సాయన రాజేష్, వేమూరి త్రినాథ్, తిరుపతి రావు, మురళి, బూరగడ్డ వెంకటేశ్వరరావు, విశ్వనాథ్, షణ్ముఖ రెడ్డి, చింతా రామకృష్ణ, ఇమ్మిడి శెట్టి భాను, శైలజ, పడాల పూర్ణ, భవాని, దుర్గ, సౌమ్య, శిరీష, నాగరాణి, జనాపాలకి, పరుచూరి రాజేష్, కాగిత శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# "సూపర్ సిక్స్ - సూపర్" హిట్ సభ సక్సెస్

● ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల పక్షపాతి ● పట్టణ వీధులలో వేలాది మంది మహిళలతో ర్యాలీ నిర్వహించిన ఏం ఎల్ ఏ సౌమ్య ● థాంక్యూ సీఎం అంటూ నినదించిన మహిళలు ● "స్త్రీ శక్తి" సభ సూపర్ హిట్







**నందిగామ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు మంగళవారం స్త్రీ శక్తి కార్యక్రమం ఘనంగా జరిగింది. గాంధీ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు వేలాదిమంది మహిళలతో తంగిరాల సౌమ్య భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రజలను ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా అంగన్వాడీ, డ్వాక్రా సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత,నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం (బోస్),ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. మొదటగా స్త్రీ%-%శిశు సంక్షేమశాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ను విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించి అక్కడి మహిళలతో పరస్పర చర్చలు జరిపారు. అనంతరం లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తంగిరాల సౌమ్య అట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని కొనియాడారు. వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి 1000 రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నప్పటికీ, చంద్రన్న కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఒకేసారి 1000 రూపాయలు పెంచారని గుర్తుచేశారు. అలాగే "తల్లికి వందనం" పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 15,000 రూపాయలు లభించేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని పేర్కొన్నారు. ఒక మైనారిటీ కుటుంబానికి చెందిన 14 మంది పిల్లలందరికీ తల్లికి వందనం పథకం ద్వారా సహాయం అందిందని ఉదాహరణగా చెప్పారు. డ్వాక్రా వ్యవస్థ ద్వారా కోటి మంది మహిళలకు శక్తివంతమైన వేదికను అందించిందీ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నారని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, చంద్రబాబు నాయుడు అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లుగా నడిపిస్తున్నారని కొనియాడారు. అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన విషయం గుర్తుచేశారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పట్టణంలో జరిగిన ఈ స్త్రీ శక్తి కార్యక్రమం మహిళా శక్తి ప్రతిభను ప్రతిబింబించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయాన్ని కూడా చాటిచెప్పింది. స్త్రీ శక్తి కార్యక్రమములో చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అలానే కళాశాల విద్యార్థినులు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తున్న విధానాన్ని కొనియాడారు. మొత్తం కార్యక్రమంలో సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు మరియు గ్యాస్ సిలిండర్ సూపర్ సిక్స్ హామీల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండల కృష్ణకుమారి, వివిధ హోదాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు,విద్యార్థినులు,మహిళలు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్ మనోహర్

-11వ వార్డులో ఇంటర్ కనెక్షన్ పనులు, 7వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణం పనులు పరిశీలన..






**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) ::** గుడివాడ పురపాలక సంఘంలో మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ ఫీల్డ్ విజిట్ లో భాగంగా 7 వ వార్డును మరియు 11 వ వార్డును సందర్శించారు. కమీషనర్ మునుపటి వార్డు పర్యటనలలో గుర్తించిన సమస్యలు.. 11వ వార్డు మంచినీటి సరఫరా, ఏడవ వార్డు కొత్తపేటలోని సి.సి రోడ్డు నిర్మాణం లను పరిష్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ 11 వ వార్డులో జరిగిన ఇంటర్ కనెక్షన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి మరియు అక్కడి ప్రజలతో మాట్లాడి మంచినీటి సరఫరా గురించి తెలుసుకున్నారు. అలాగే 7వ వార్డు కొత్తపేటలో జరుగుతున్న సిసి రోడ్డు వర్క్ను ఇన్స్పెక్ట్ చేసి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అలాగే వినాయక చవితి సందర్భంగా పెద్ద కాలువ వంతెన దగ్గర మరియు దొండపాడు కాలువ దగ్గర పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయకుడి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు.

# యువత దేశ సేవకు అంకితమవ్వాలి



**తిరువూరు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం మారుమూల ప్రాంతం పుట్రెల శివారి గ్రామం రామా నగర్ నివాసిని మా నాన్నగారు రిటైర్డ్ హెడ్ మాస్టర్ మొండితోక పరమానందం సుశీలమ్మ కుమారుడు మొండితోక సుప్రీంకర్ ఆయనకు ఇంగ్లీషులోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఇంగ్లీషులో రీసెర్చ్ చేసినందుకుగాను ఇంగ్లీషులో అతి పెద్ద పుస్తకంలో వరల్డ్ గిన్నిస్ బుక్ లో ఉంది న ఆర్టికల్ అందులో వచ్చినందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేజర్ సుప్రీం కర్ ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ మారుమూల గ్రామం జన్మించి ఈరోజు వరల్డ్ గిన్నిస్ బుక్ అవార్డు సాధించటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తపరిచారు కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చును మేజర్ చూసి నేటి యువతీ యువకులు ముందుకు సాగాలని ఆయన తెలిపారు. మేజర్ మాట్లాడుతూ నేటి తరం యువకులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాల అధిరోహించి భారతదేశం అవునత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని మేజర్ యువతకు పిలుపునిచ్చారు

# మైలవరంలో మదర్ థెరీసా జయంతి



**మైలవరం,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు.ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, ట్రస్ట్ సభ్యులు మైలవరం ప్రధాన కూడలిలో మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ విశ్వమాత సమానత్వమే మన సరిహద్దు అంటూ నిజ జీవితంలో ఆచరించి చూపిన ఆదర్శ భారతరత్న మదర్ థెరీసా అని కొనియాడారు.దిక్కులేని అనాథలను, దివ్యాంగులను,అనాథ వృద్ధులను అక్కున చేర్చుకుని వారి జీవితాలకు భరోసా కల్పించిన మానవతావాది మదర్ థెరీసా అన్నారు.మానవసేవే మాధవ సేవ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటూ కష్టజీవుల కడగండ్లను కడతేర్చిన కరుణామయి మదర్ థెరీసా అన్నారు ఈ కార్యక్రమంలో వంగూరు రమేష్ బాబు,సభ్యులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధి నిమిత్తం రూ॥15,001/-లు విరాళం..



**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామివారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం కురుచేటి నాగ సుధాకరరావు, అశోక్ తేజ లు సోమవారం రాత్రి రూ॥ 15001/-లు విరాళంగా సమర్పించియున్నారని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈ.ఓ.) వై. శ్రీనివాసరావు (వాసు) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో వారికి వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చి, అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, విక్కుర్తి పోతురాజు, ముళ్ళపూడి రమణమూర్తి, వీరమాచినేని శైలజ, సాసుపల్లి శారద, చేపరాల విజయలక్ష్మి, గొంతుపులి కనక దుర్గాభవాని లు పాల్గొన్నారని వాసు తెలిపారు.

# మదర్ థెరిస్సాకు ఘన నివాళి..

● థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వాకర్స్ మిత్రులు..



**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** మదర్ థెరీసా గారి 115వ జయంతి సందర్భంగా జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు అధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సనకా సుబ్బారావు మాట్లాడుతూ సేవాభావం, దయాగుణానికి ప్రతీక నిలిచిన మదర్ థెరిసా ప్రేమ తత్వం, సేవానిరతికి ఉన్న తిరుగులేని శక్తిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. తారకరామా వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి మాట్లాడుతూ విశ్వజననీయమైన ప్రేమకు థెరిసా నిదర్శనమని, పేదవారి పట్ల ప్రేమ, జాలి, దయ కలిగి నడుచుకోవడం అమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మానవతావాదిగా తన సేవలద్వారా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగుమాల బ్రహ్మయ్య, బచ్చు రాధాకృష్ణ, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, చిన్నం గంగాధర రావు, సూరిబాబు, కేశవరావు, అంకమ్మ రావు, గొరిపర్తి రవీంద్రనాథ్, ది గుడివాడ మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలు యమ్. దీవెన, సెక్రటరీ వి. ప్రతిమ, తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, పిల్లి సునీత, వీరమాచినేని శైలజ, కుంభం నాగమణి, చల్లా ఈశ్వరీ దేవి నత్తా భూలక్ష్మి, బేతు ఆండాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి: జ్యోతుల నవీన్

-మెగా డిఎస్సీతో నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం




**కాకినాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** మెగా డీఎస్సీతో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలిచిందని తెలుగు దేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం 16,347ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారీ టీచర్ పోస్టుల భర్తీకి క్రమం తప్పకుండా డీఎస్సీ నిర్వహించామని తెలిపారు. ఈసందర్భంగా గత పాలనలో చేపట్టిన నియామకాల గణాంకాలు వెల్లడించారు.డీఎస్సీ నిర్వహించకుండా వైసీపీ 24 కేసులు వేయించినా, వాటిని అధిగమించి డీఎస్సీ నిర్వహించిన ఘనత మంత్రి లోకేష్ కు దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో దాదాపు 1,80, 208 టీచర్ పోస్టుల భర్తీ భర్తీ చేసామన్నారు. ప్రభుత్వం ఎల్లవేళలా నిరుద్యోగులకు అండగా ఉంటుందని నవీన్ మరోసారి చెప్పారు.

# ప్రతి విద్యార్థి ఆత్మ రక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ ను నేర్చుకోవాలి




**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏజికే మున్సిపల్ హై స్కూల్ నందు కృష్ణాజిల్లా ఎస్పీ గారైన ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి ధీరజ్ నీల్ ఆధ్వర్యంలో, ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె. హనీష్ బాబు సెల్ఫ్ డిఫెన్స్ నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొనే విధానాలను సీ.ఐ., నిపుణులు ప్రాక్టికల్గా చూపించారు. ప్రత్యేకంగా బాలికలకు స్వీయ రక్షణ అవసరం ఎంత ముఖ్యమో వివరించారు. సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాల నుండి రక్షించుకోవడం కోసం విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం ర్యాలీలోఎమ్మెల్యే ను కలిసిన మైనార్టీ నాయకులు



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ఎన్డీఏ కూటమి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీత రామయ్య ఆధ్వర్యంలో స్త్రీ శక్తి పథకం ర్యాలీలో పాల్గొన్నా మైనార్టీ నాయకులు షేక్ మహమ్మద్ ఆజాద్ వారి సతీమణి రజియా బేగం మరియు అక్క గౌస్య బేగం మన జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ని ర్యాలీ లో కలిసి అభినందనలు తెలిపారు.

# ఎ.ఎన్.ఆర్ కళాశాలలో ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు



**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** "మెరుగైన భారత దేశాన్ని నిర్మించడంలో నా పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలో 76 మంది కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనపరిచిన ఎం. శ్రీ లక్ష్మి దుర్గకు ప్రథమ బహుమతి, టి.ఎన్.వి. సాహిత్యకు ద్వితీయ బహుమతి, మహమ్మద్ నిదహున్నిసాకు తృతీయ బహుమతి, కన్సోలేషన్ వి.ప్రసన్నవల్లిలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, తెలుగు విభాగాధిపతి మరియు కళాపీఠం కన్వీనర్ డాక్టర్ డి.ఎస్. ప్రత్యూష, ఇంగ్లీష్ విభాగాధిపతి సి.హెచ్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

## -మైలవరంలోఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు అందజేత





**మైలవరం,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు కోయ సుధ మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ త్రిశక్తి పీఠం ఆధ్వర్యంలో మట్టితో రూపొందించిన వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మైలవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భక్తులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రోత్సహిస్తే మనం కచ్చితంగా నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అన్నారు. రంగులు, రసాయనాలతో తయారుచేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం ఏర్పడుతుందనీ, దీంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంద న్నారు. వాతావరణం, నీటి కాలుష్యం కాకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల న్నారు. మైలవరం పట్టణంలో గత ఆరేళ్ళ నుంచి ప్రతి ఏడాది మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు కోయ సుధను, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, హిందూ ధార్మిక సంస్థల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రకృతికి నష్టం కలిగించే పదార్థాలతో కాకుండా మట్టితో తయారు చేసే విగ్రహాలను మాత్రమే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు,ఏఎంసి ఛైర్మన్ నవ్యశ్రీ, బి జె పి నాయకులు వెంకటేశ్వరరావు, శీలం బ్రమ్మయ్య, జొన్నలగడ్డ గంగాధరరావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



**నందిగామ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ సెంటర్ లో రామిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో వివిధ రకాల విత్తనాలతో కలిపి తయారుచేయించిన 4850మట్టి వినాయకుల విగ్రఃలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ కె. బాలక్రిష్ణ , నందిగామ ఎంపిడిఓ శ్రీనివాస్ ,మునిసిపల్ కమిషనర్ లోవ రాజు , లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లెంపాటి ప్రసాద్ , కాకతీయ స్కూల్ అధినేత కాపా రవింద్ర నాధ్ , లయన్స్ క్లబ్ సభ్యులు మండడపు సీతారామయ్య , డాక్టర్ మహేంద్ర , చల్లా గాంధీ , డాక్టర్ చిన్న , రామకృష్ణ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మట్టి వినాయకుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా వివిధ రకాల విత్తనాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన విగ్రహాల పంపిణీ చేశామని తెలిపారు. ప్రకృతి నుండి ఎన్నో తీసుకుంటున్నామని, ఎన్నో అనుభవిస్తున్నామని , ప్రకృతి కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినాయక చవితి ప్రకృతి సిద్ధమైన పండుగ అని పేర్కొన్నారు. ప్లాస్టర్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల జీవరాసులు నీటిని ప్రకృతిని పక్షులకి హాని కలక్కుండా ఉండాలని వివరించారు. ఆర్డిఓ బాలకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల, కలర్ విగ్రహాలు వాడటం వల్ల భవిష్యత్తులో జరగబోయే కలుషితం కారణం అవుతుందని తెలిపారు. మట్టి విగ్రహాలు వాడి విగ్రహాలు వాడి అలాగే మా ఇంట్లో కూడా మట్టి వినాయకుని వాడతానని రానున్న కాలంలో 100% మట్టి విగ్రహాలు వాడే విధంగా ఉండాలని తెలియజేశారు. 25 సంవత్సరాలు పంపిణీ చేస్తున్న శ్రీధర్ ని అభినందించారు. మునిసిపల్ కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ ప్రకృతి గురించి మాట్లాడి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడవద్దు అని తెలిపారు. భావితరాలను కాపాడాలని సహజసిద్ధమైన వినాయకుని పండగని జరుపుకోవాలని మట్టి విగ్రహాలు వాడాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, సేవా సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ



**విజయవాడ (జి.కొండూరు), ఆగష్టు 26 (వార్తాప్రభ) :** ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ గవర్నర్‌పేట, హనుమాన్ పేట పరిసర ప్రాంతాల్లో సుమారు 250 మంది నిరుపేదలకు ఆహార పొట్లాలు, మంచినీటి ప్యాకెట్లను ట్రస్ట్ ప్రతినిధులు మంగళవారం పంపిణీచేశారు. ట్రస్ట్ ఫౌండర్ రాసంశెట్టి నందకిశోర్, ప్రెసిడెంట్ తనూజారాణి, వాలంటీర్ ఆర్గనైజర్ శ్రీ చైతన్య నాగ బద్రీనాథ్, ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్, ట్రస్టీ రాసంశెట్టి నందకిషోర్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగి స్తున్నామని తెలిపారు. అభాగ్యులను ఆదుకోవటంతోపాటుగా వారికి దుస్తులు, దుప్పట్లు వంటివి కూడా పంపిణీచేస్తున్నామని తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాల్లో నిరాశ్రయులైన వారికి వస్తు సామాగ్రి, ధనరూపంలో సహాయ సహకారాలను అందిస్తున్నామని నందకిషోర్ వెల్లడించారు. పటమటలోని శ్రీ చైతన్య స్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థిని సాత్వికకు టెక్స్, నోట్‌బుక్స్‌ను కూడా అందజేశామని, ఎల్ఐసి విజయవాడ సిటీ బ్రాంచ్-1 మేనేజర్ ఎం.సుధాకర్ సహకారాన్ని అందించారన్నారు.

# అన్నదానం కు 50 వేలు, గోసంరక్షణ కు 50 వేలు విరాళాలు



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అన్నదానం కు మరియు గోసంరక్షణకు హైదరాబాదు, హుమాయిన్ నగర్ వాస్తవ్యులు కావాటి రవికుమార్, భగవతి దంపతులు, వారి కుమారుడు, కోడలు శ్రీ సాయి, వరలక్ష్మీ దంపతులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి హెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ సూచనల మేరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 50వేల రూపాయలు, గో సంరక్షణకు 50 వేల రూపాయలు విరాళములు ఆలయ ధర్మకర్తలు పాలాది వెంకటరమణ, బెజవాడ శ్రీనివాసరావు, ఆలయ ఈ ఈ ఎల్ రమ, ఆలయ సూపరిండెంట్ లక్ష్మణ్ సమక్షంలో అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ ప్రధాన అర్చకులు, మర్రే బోయి న గోపి బాబు,వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు..

# మానవత్వానికి మరో పేరు విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్.



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 26 (వార్తాప్రభ) :** ఆపదలో ఉన్న వారికి ఎన్నో సహాయాలు, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య సదుపాయం ఆపన్నులకు అభయ హస్తం అందించడం ఆయనకి అలవాటు. దశాబ్దాలుగా ఆయన చేస్తున్న సేవలు మైలురాళ్ళు గా చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. ఇటు పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు అందించిన సతీష్ కుమార్ ఇటీవల ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాలలో ఆశ్రయము పొందుతున్న ఇద్దరు అనాధ చిన్నారులను ( రామ లక్ష్మణ )ఇటీవల దత్తత తీసుకున్నారు. మంగళవారం ఆ చి న్నా రు ల ను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం మెట్ల వద్ద అనాధ చిన్నారులను ఆశాజ్యోతి వెల్ఫేర్ సొసైటీ స్వీకరించింది. ఇలా ఎంతోమంది అనాధ చిన్నారులకు ఆశాజ్యోతి పాఠశాలలో ఆశ్రయం పొందుతున్నారు. వారి ఆలనా పాలన చూస్తూ భవిష్యత్తుకు బంగారు బాటను అందిస్తూ వారిలో ఆత్మ విశ్వాసం మనోధైర్యం నింపుతున్నారు. తిరుపతి దేవస్థానం వద్ద లభ్యమైన ఇరువురు చిన్నారులను (రామ లక్ష్మణ) పుట్టగుంట దత్తత తీసుకున్న వారికి అవసరమైన ఫీడింగ్ అందించడానికి ముందుకు వచ్చారు. వారికి అవసరమైన ఆహారం వస్తు సామాగ్రి కావాల్సిన సదుపాయాలను కల్పించడానికి ఆశాజ్యోతి పాఠశాల నిర్వహకులకు భరోసా ఇచ్చారు . చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి పుట్టగుంట ముందు కు రావడం నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఆశ్రమం ఆశా జ్యోతి నిర్వాహకులు మరీదు వెంకటస్వామి,మరీదు మాధవీలత పుట్టగుంటకు అభినందనలు తెలియజేశారు.

# విద్యావికాస్‌లో వినాయక చవితి వేడుకులు..





**గుడివాడ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం విద్యావికాస్ ప్రాంగణం లో చిన్నారులచే గణపతి పూజా కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణానికి హాని లేని మట్టి, పసుపు, పిండి, చెట్ల ఆకులు, కాగితాలతో తయారు చేసిన గణేషుని విగ్రహాలని చిన్నారులు తమ తమ ఇంటివద్దనుండి తీసుకువచ్చి ఏర్పాటు చేయడం ఎంతో ముదావాహం.. ఈ సందర్భంగా రెండవ తరగతి చిన్నారులు మీగడ దివ్యశ్రీ మరి యు కోడూరు దాక్ష్యాణి లు చేసిన నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రుల ను మైమరపింప చేసినవి. విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, ప్రైమరీ మరియు హైస్కూల్ హెడమాస్టర్స్ చిన్నారులను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ చక్కగా పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యా వికాస్‌లో అన్ని మతాలను గౌరవిస్తూ ప్రతి పండుగను వేడుకలా నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు టీచర్స్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.....సూపర్ హిట్...

## -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**పెనుగంచిప్రోలు,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం లోని మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన "స్త్రీ శక్తి" కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముందుగా జగ్గయ్యపేట ఆర్టీసీ బస్టాండ్ నుండి పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ దేవస్థానం వరకు మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి, అక్కడి నుంచి పాత సినిమా హాల్ సెంటర్ వరకు అద్భుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాఎన్ టీ ఆర్ సర్కిల్ వద్ద శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ మహిళల పక్షపాతి అని, వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ "సూపర్ సిక్స్" పథకం అమలులోకి రావడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారాలు చేసే మహిళలు, ఆసుపత్రులకు వెళ్లే వారు, మరియు పేద వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక భారం అయినా భరించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. మహిళలు, ట్రాన్స్ జెండర్ల ఆర్థిక భారం తగ్గించి వారిని సామాజిక%-%ఆర్థికంగా బలపరచడమే ఈ పథక లక్ష్యం. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, అల్ట్రా ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం లభిస్తుందని, ఆధార్ / రేషన్ కార్డు / ఓటర్ ఐడీ / పాన్ కార్డు చూపించడం ద్వారా ఈ సౌకర్యాన్ని పొందవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,చింతల సీతారామయ్య, మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి,కర్ల వెంకట నారాయణ, గజ్జి కృష్ణ మూర్తి,జిల్లేపల్లి. సుదీర్ బాబు, చుం చురమేష్,భాడిశ, మురళి కృష్ణ, తిరుమలేశ్వరి, కల్లూరి, శ్రీ వాణి, కర్లనాగేశ్వర రావు,కొత్తపల్లి, సతీష్ కుమార్, గింజుపల్లి గోపి,నల్లపునేని, కొండ, కర్ల. కోటేశ్వరి, మాదినేని వెంకట్రావు, లగడపాటి ప్రవీణ్,షేక్ మహమ్మద్ అజాద్,నూతల పాటి వెంక టేష్,తాడపనేని సత్యం బాబు, చింతల. పాండవులు, సూర్య కుమారి, నల్లపునేని జ్యోతి, గుంద్ర మిరియమ్మ, బోళ్ల రాణి, తుమ్మల సూరమ్మ, బుద్దా ఉసెనమ్మ, గ్రామస్తులు, మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మహిళ కార్యకర్తల తో కలిసి సహబంతి భోజనాలు చేశారు.

# కాకినాడలో ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు చర్యలు

● రూ.16.40కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు ● ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ, ఆగష్టు 26 (వార్తాప్రభ) :** జిల్లా కేంద్రం కాకినాడలో ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ కాకినాడలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించిన 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి కొనసాగింపుగా ఆయుర్వేద కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గత ఏడాది నవంబర్ లో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ కు లేఖ రాయగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపిస్తే నేషనల్ ఆయుష్ మిషన్ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ను వ్యక్తిగతంగా కలిసి కాకినాడలో ఆయుర్వేద కళాశాల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి ఇటీవల కేంద్రానికి రూ.16.40 కోట్ల అంచనా వ్యయంతో కళాశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలో కేంద్రమంత్రి ప్రతాప్ రావు జాదవ్ ను వ్యక్తిగతంగా కలిసి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. త్వరితగతిన స్పందించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం : యార్లగడ్డ




**గన్నవరం,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ద్వారా దేశంలోనే విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో యువత కు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్, దివ్యాంగా అభ్యర్థులకు వయోపరిమితిని సడలించి వారికి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగం ముందుకు వెళుతుందని నమ్మిన మంత్రి లోకేష్ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలకు నూతన వెలుగులు తెస్తున్న లోకేష్ కృషిని కొనియాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో 13 డిఎస్సీలు నిర్వహించి 1.802 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులకు తోడు, ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీ లు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన సంగతిని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అధిక శాతం చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని యార్లగడ్డ వివరించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉందన్న విషయం గణాంకాలు పరిశీలిస్తే వెల్లడవుతుందన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 14 నెలల కాలంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించినట్లు చెప్పారు. 700 కోయ భారతి టీచర్ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ సేవలను పునరుద్ధరించినట్లు యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని యువత బాగుపడటం ఇష్టం లేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీను ఆపేందుకు కోర్టుల్లో 24 కేసులు వేయించారని అవన్నీ తట్టుకొని డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసిన ఘనత లోకేష్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చివరి వరకు సాగదీసి 2024 ఎన్నికలకు ముందు 6100 పోస్టులకు డీఎస్సి విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని జగన్ వైఖరి పై ధ్వజమెత్తారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం, యువత బాగుపడటం జగన్మోహన్ రెడ్డికి సుతరాము ఇష్టం లేదని విమర్శించారు. అనుక్షణం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే విధంగా కుట్రలతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు పిలుపునిచ్చారు.

# పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం నండూరి శర్మ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** పర్యావరణానికి హాని చెయ్యని విధంగా సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నండూరి శర్మ కోరారు. మంగళవారం ఉదయం స్థానిక విజయవాడ రోడ్లోని పుట్టగుంట సతీష్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో ఉచితంగా వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నందిగం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసి రావాలని, మట్టి వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ అక్కినేని రాఘవేంద్రరావు, మన్నే శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నాయకులు అట్లూరి రాజశేఖర్, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర, నల్లగంచు రామకృష్ణ, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, ప్రముఖ ఆధ్యాత్మిక కార్యకర్త యడవల్లి పాండు, పరుచూరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** గత కొన్ని రోజులుగా గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు వైరల్ ఫీవర్ కారణంగా అనారోగ్యానికి గురయ్యారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు త్వరగా కోలుకుని నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని బాపులపాడు మండలం అంపాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో ఎన్ఆర్ఐ కోడె రేవంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నూటొక్క కొబ్బరికాయలు కొట్టి దైవానికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అంపాపురం గ్రామ అధ్యక్షులు సుంకర రాజా వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు యల్లా సుధీర్, అన్నే శ్రీనివాసరావు, బజారు వెంకటేశ్వరరావు, డి పాండు, హరికృష్ణ రమాదేవి ,నితిన్ సాయి ,నాగరాజు, కార్తీక్, అన్నే సాయి వెంకటేష్, బందారు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసిన ఎకో బ్లూ,రాప్ స్టార్స్



**నందిగామ,ఆగష్టు 26 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో బ్లూ మరియు రాప్ స్టార్స్ వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతు పేటలోని గీతా మందిరం వద్ద 250 మందికి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు మరియు వ్రతకల్ప పుస్తకములు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏకో బ్లూ కంపెనీ అధినేత వైయస్ బాబు,రాప్ స్టార్స్ సభ్యులు రాఘవేంద్ర,కొప్పు సాయి,సతీష్, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, జమ్ముల సతీష్,పి ఆంజనేయులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188